తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్‌కు సంబంధించిన స్టడీమెటీరియల్, సిలబస్, గైడెన్స్, ప్రీవియస్ పేపర్స్, మోడల్ పేపర్స్ మొదలైన వాటి కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.. మీకు కావాల్సిన సమాచారం తెలుసుకోండి.

సాక్షి ప్లస్
మంగళవారం। 11-2-2025

# నూతన పంచాయతీరాజ్ చట్టం ఎప్పుడు అమల్లోకి వచ్చింది?

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్
పాలిటీ

## స్థానిక ప్రభుత్వాలు

### జి.వి.కె.రావు కమిటీ

- గ్రామీణాభివృద్ధి సాధనకు ఉండాల్సిన సంస్థాగత ఏర్పాట్ల అధ్యయనం కోసం ప్రణాళిక సంఘం 1985లో జి.వి.కె. రావు అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసింది.

#### కమిటీ సూచనలు

- విధాన రూపకల్పన అమలుకు జిల్లా ప్రధాన యూనిట్‌గా ఉండాలి.
- నిర్ణీత గడువులోగా పంచాయతీరాజ్ సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలి.
- పంచాయతీరాజ్ సంస్థలకు ఎక్కువ వనరులను అందుబాటులో ఉంచాలి.
- పేదరిక నిర్మూలన కోసం చేపట్టే పథకాల అమల్లో పంచాయతీరాజ్ సంస్థలు చురుకైన పాత్ర పోషించాలి.
- ప్రజాస్వామ్య వికేంద్రీకరణలో జిల్లా పరిషత్ ప్రముఖ పాత్ర వహించాలి.
- రాష్ట్రస్థాయిలో కొన్ని ప్రణాళిక బాధ్యతలను జిల్లా ప్రణాళిక బోర్డులకు అప్పగించాలి.
- జిల్లా అభివృద్ధి అధికారి పేరుతో ఒక పదవిని సృష్టించాలి. ఇతనికి జిల్లా పరిషత్‌కు చెందిన ముఖ్య కార్యనిర్వాహక బాధ్యతలు అప్పగించాలి.
- అభివృద్ధి కార్యక్రమాల్లో కలెక్టర్ పాత్రను తగ్గించాలని ఈ కమిటీ సిఫార్సు చేసింది.

### ఎల్.ఎం.సింఘ్వీ కమిటీ

- రాజీవ్ గాంధీ కాలంలో 1986లో పంచాయతీరాజ్ సంస్కరణల కోసం ఎల్.ఎం. సింఘ్వీ కమిటీని నియమించారు.

#### కమిటీ సిఫారసులు

- పంచాయతీరాజ్ సంస్థలకు రాజ్యాంగ హోదా కల్పించాలి.
- రాజ్యాంగ సవరణలు చేసి వీటిని రాజ్యాంగబద్ధం చేయాలి.
- కొన్ని గ్రామాలను కలిపి న్యాయ పంచాయతీలను ఏర్పాటు చేయాలి.
- గ్రామ పంచాయతీలకు ఆర్థిక వనరులు కల్పించాలి.
- పంచాయతీరాజ్ సంస్థలు, ఎన్నికలు, రద్దు మొదలైన అంశాలు పరిశీలించడం కోసం 'జ్యుడిషియల్' ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలి.
- రాజీవ్‌గాంధీ ప్రభుత్వం 64వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీరాజ్ సంస్థలకు, 65వ రాజ్యాంగ సవరణ ద్వారా నగర పాలక సంస్థలకు రాజ్యాంగ బద్ధత కల్పించాలని భావించింది. కానీ ఆ సవరణలు ఆమోదం పొందలేదు.

**పీవీ నరసింహారావు హయాంలో.. పంచాయతీరాజ్ చట్టం కోసం 1991లో రాజ్యాంగ సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ రాజ్యాంగ సవరణ బిల్లును 1992 డిసెంబర్ 22న లోక్‌సభ, డిసెంబర్ 23న రాజ్యసభ ఆమోదించాయి. దేశంలోని 17 రాష్ట్రాలు ఈ బిల్లును ఆమోదించాయి. 1993 ఏప్రిల్ 20న రాష్ట్రపతి ఈ బిల్లుపై సంతకం చేశారు.**

### పి.కె. తుంగన్ కమిటీ

- కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పి.కె. తుంగన్ నాయకత్వంలో 1987లో ప్రధాని రాజీవ్ గాంధీ.. మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేశారు. పంచాయతీరాజ్ వ్యవస్థకు స్వయం సమృద్ధి కల్పించి, దేశం అంతటా వర్తించే పంచాయతీరాజ్ వ్యవస్థను రూపొందించాలనే లక్ష్యంతో ఈ సంఘాన్ని ఏర్పాటు చేశారు.

### 73వ రాజ్యాంగ సవరణ

- పంచాయతీరాజ్ చట్టం కోసం లోక్‌సభలో 1991లో రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. ఆ సమయంలో పి.వి.నరసింహారావు ప్రధానిగా ఉన్నారు.



- పంచాయతీరాజ్ వ్యవస్థపై ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లును 1992 డిసెంబర్ 22న లోక్‌సభ, డిసెంబర్ 23న రాజ్యసభ ఆమోదించాయి.
- 17 రాష్ట్రాలు ఈ బిల్లును ఆమోదించాయి. 1993 ఏప్రిల్ 20న రాష్ట్రపతి ఈ బిల్లుపై సంతకం చేశారు.
- 73వ రాజ్యాంగ సవరణ ద్వారా 1993లో నూతన పంచాయతీరాజ్ చట్టాన్ని రాజ్యాంగబద్ధం చేశారు. రాజ్యాంగంలోని 9వ భాగంలో.. 11వ షెడ్యూల్లో ఆర్టికల్ 242(ఎ) నుంచి ఆర్టికల్ 243 ఎ(ఓ) వరకు వీటిని పొందుపర్చారు
- నూతన పంచాయతీరాజ్ చట్టం 1993 ఏప్రిల్ 24న అమల్లోకి వచ్చింది.
- ఆర్టికల్ 243 పంచాయతీల గురించి వివరిస్తుంది.
- ఆర్టికల్ 243(ఎ) ప్రకారం గ్రామసభ, ఆర్టికల్ 243(బి) ప్రకారం ప్రతి రాష్ట్రంలో మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ ఉంటుంది.
- ఆర్టికల్ 243(సి) పంచాయతీ నిర్మాణం, ఎన్నికల గురించి తెలుపుతుంది.
- ఆర్టికల్ 243(డి) ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించాలి. మహిళలకు 1/3వ వంతు స్థానాలు కేటాయించాలి.
- మహిళలకు 243(ఇ) ప్రకారం పంచాయతీల కాలపరిమితి ఐదేళ్లు.
- ఆర్టికల్ 243(హెచ్) ప్రకారం రాష్ట్రపతి, శాసనసభ చేసిన చట్టం ఆధారంగా పన్నులను వసూలు చేసే అధికారం పంచాయతీలకు ఉంటుంది.
- ఆర్టికల్ 243(ఐ) ప్రకారం రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని, ఆర్టికల్ 243(కె) ప్రకారం రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని.. గవర్నర్ ఏర్పాటు చేస్తారు.
- గ్రామంలోని ఓటర్లతో గ్రామసభ ఏర్పాటు చేయాలి.
- అన్ని రాష్ట్రాలు కచ్చితంగా మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి.
- గ్రామాల్లో గ్రామ పంచాయతీ, మధ్యస్థాయిలో పంచాయతీ సమితిలు, జిల్లాస్థాయిలో జిల్లా పరిషత్ ఏర్పాటు చేయాలి.
- పంచాయతీరాజ్ సంస్థలకు పోటీ చేయడానికి కావాల్సిన కనిష్ఠ వయస్సు 21 ఏళ్లు.
- ఏదైనా ఒక రాష్ట్రంలో 20 లక్షల కంటే తక్కువ జనాభా ఉంటే రెండో అంచె పంచాయతీరాజ్ వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదు.
- 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థ అమల్లో లేని రాష్ట్రాలు... జమ్మూ కశ్మీర్, నాగాలాండ్, మేఘాలయ, మిజోరాం; మణిపూర్‌లోని కొండ ప్రాంతాలు, పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్, గుర్కా హిల్ కౌన్సిల్ ప్రాంతం.
- 2000లో 83వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టికల్ 243(ఎం)ను చేర్చి అరుణాచల్ ప్రదేశ్‌లో ఎస్సీలకు రిజర్వేషన్లు తొలగించారు.
- ఆంధ్రప్రదేశ్‌లో నూతన పంచాయతీరాజ్ చట్టం 1994 మే 30న అమల్లోకి వచ్చింది.
- 1994 నూతన పంచాయతీరాజ్ చట్టం ప్రకారం పంచాయతీరాజ్, మున్సిపాలిటీలలో ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 8 శాతం, బీసీలకు 33 శాతం, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించారు.
- పంచాయతీరాజ్ సంస్థలకు 11వ షెడ్యూల్లో 29 అధికారాలు కల్పించారు. వీటిపై పంచాయతీరాజ్ సంస్థల అధికార పరిధి ఉంటుంది.

### 11వ షెడ్యూల్లోని ముఖ్యాంశాలు

- వ్యవసాయం, భూ సంస్కరణలు, చిన్నతరహా సాగునీటి పథకాలు– చేపల పెంపకం, సామాజిక అడవులు, తాగునీటి వసతి, రోడ్లు, బీపీఎల్ పథకాలు, వైద్యం, గ్రంథాలయాలు, ప్రజాపంపిణీ వ్యవస్థ, కుటుంబ పరిరక్షణ, సామాజిక ఆస్తుల పర్యవేక్షణ, పారిశ్రామిక శిక్షణ– స్త్రీలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు.

### గతంలో అడిగిన ప్రశ్నలు

1. స్థానిక సంస్థల్లో ఓటింగ్ వయసు?
   ఎ) పదహారేళ్లు  బి) పద్దెనిమిదేళ్లు
   సి) 21 ఏళ్లు  డి) 25 ఏళ్లు
2. ఏ రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థ అమల్లో లేదు?
   ఎ) నాగాలాండ్  బి) కేరళ
   సి) త్రిపుర  డి) అసోం

**సమాధానాలు:** 1) సి; 2) బి.

### మాదిరి ప్రశ్నలు


1. 73వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని ఏ ప్రధాన మంత్రి హయాంలో రూపొందించారు?
   ఎ) రాజీవ్‌గాంధీ
   బి) చంద్రశేఖర్
   సి) వి.పి.సింగ్
   డి) పి.వి.నరసింహారావు
2. 73వ రాజ్యాంగ సవరణ చట్టం భారత రాజ్యాంగంలోని ఏ విభాగానికి సంబంధించింది?
   ఎ) Part-VII  బి) Part-VIII
   సి) Part-IX  డి) Part-X
3. భారత రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ జిల్లా ప్రణాళికా మండలి గురించి వివరిస్తుంది?
   ఎ) 243-ZE  బి) 243-ZD
   సి) 243-ZB  డి) 243-ZC
4. స్థానిక ప్రభుత్వ సంస్థలకు సంబంధించి మొదటి తీర్మానంగా దేన్ని అభివర్ణిస్తారు?
   ఎ) లార్డ్ రిప్పన్ తీర్మానం
   బి) లార్డ్ మెయో తీర్మానం
   సి) బ్రిటిష్ రాణి తీర్మానం
   డి) వికేంద్రీకరణ
5. స్థానిక స్వపరిపాలనపై ఏ జాతీయ నాయకుడికి ఎక్కువ గౌరవం, విశ్వాసం ఉండేవి?
   ఎ) జవహర్ లాల్ నెహ్రూ
   బి) మహాత్మాగాంధీ
   సి) లాల్ బహదూర్ శాస్త్రి
   డి) సుభాష్ చంద్రబోస్
6. ముంబై, కోల్‌కతా నగరాల్లో మున్సిపల్ కార్పొరేషన్లను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
   ఎ) 1726  బి) 1687
   సి) 1787  డి) 1870
7. లార్డ్ మెయో స్థానిక ప్రభుత్వాలకు సంబంధించి ఆర్థిక వికేంద్రీకరణ తీర్మానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
   ఎ) 1770  బి) 1860
   సి) 1857  డి) 1870
8. స్థానిక స్వపరిపాలన పితామహుడు?
   ఎ) లార్డ్ కర్జన్  బి) లార్డ్ మింటో
   సి) లార్డ్ రిప్పన్  డి) లార్డ్ మాంటెంగ్
9. జి.వి.కె. రావు కమిటీని నియమించిన సంవత్సరం?
   ఎ) 1984  బి) 1985
   సి) 1986  డి) 1972
10. జిల్లా ప్రణాళికా వికేంద్రీకరణలో జిల్లా కలెక్టర్ ముఖ్యపాత్ర పోషించాలని సిఫారసు చేసిన కమిటీ?
    ఎ) సి.హెచ్.హనుమంతరావు కమిటీ – 1984
    బి) దంత్‌వాలా కమిటీ – 1978
    సి) ఎల్.ఎం.సింఘ్వీ కమిటీ – 1986
    డి) పి.కె.తుంగన్ కమిటీ – 1987
11. 73వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని ఎన్ని రాష్ట్రాలు ఆమోదించాయి?
    ఎ) 16  బి) 17  సి) 18  డి) 19
12. నూతన పంచాయతీరాజ్ చట్టం – 1993 ఎప్పుడు అమల్లోకి వచ్చింది?
    ఎ) 1993 ఏప్రిల్ 24
    బి) 1992 ఏప్రిల్ 25
    సి) 1993 ఏప్రిల్ 28
    డి) 1993 ఏప్రిల్ 26
13. పంచాయతీరాజ్ సంస్థలకు రాజ్యాంగ హోదా కల్పించాలని ఏ కమిటీ సిఫారసు చేసింది?
    ఎ) జి.వి.కె.రావు కమిటీ
    బి) ఎల్.ఎం.సింఘ్వీ కమిటీ
    సి) పి.కె.తుంగన్ కమిటీ
    డి) దంత్‌వాలా కమిటీ
14. బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ ఎన్ని అంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సిఫారసు చేసింది?
    ఎ) రెండంచెలు  బి) మూడంచెలు
    సి) నాలుగంచెలు  డి) ఒక అంచె
15. ఏ రాష్ట్రంలో నాలుగంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ అమల్లో ఉంది?
    ఎ) పశ్చిమ బెంగాల్
    బి) బిహార్  సి) ఉత్తరప్రదేశ్
    డి) హర్యానా
16. ఏయే రాష్ట్రాల్లో పంచాయతీరాజ్ వ్యవస్థకు తగిన ప్రాధాన్యం లేదు?
    ఎ) ఒడిశా, హర్యానా
    బి) బిహార్, ఉత్తరప్రదేశ్
    సి) మహారాష్ట్ర, కర్ణాటక
    డి) గుజరాత్, పశ్చిమ బెంగాల్
17. 73వ రాజ్యాంగ సవరణ చట్టం ఏయే రాష్ట్రాలకు వర్తించదు?
    ఎ) జమ్మూ–కశ్మీర్
    బి) నాగాలాండ్
    సి) మేఘాలయ, మిజోరాం
    డి) పైవన్నీ
18. దంత్‌వాలా కమిటీ నివేదిక దేనికి సంబంధించింది?
    ఎ) పట్టణ ప్రణాళిక  బి) రాష్ట్ర ప్రణాళిక
    సి) జిల్లా ప్రణాళిక
    డి) బ్లాక్ లెవల్ ప్రణాళిక

**సమాధానాలు**

1) డి; 2) సి; 3) బి; 4) ఎ; 5) బి; 6) ఎ; 7) డి; 8) సి; 9) బి; 10) బి; 11) బి; 12) ఎ; 13) బి; 14) బి; 15) ఎ; 16) బి; 17) డి; 18) డి.

# సగటు మనిషి ఊపిరితిత్తుల్లో ఎన్ని లీటర్ల గాలి ఉంటుంది?

టెట్/డీఎస్సీ- ప్రత్యేకం
బయాలజీ



## శ్వాసవ్యవస్థ

శ్వాసక్రియ అన్ని సజీవకణాల్లో జరిగే జీవక్రియ. ఇందులో ఆహారపదార్థాలు (గ్లూకోజ్) ఆక్సీకరణం చెంది కార్బన్ డై ఆక్సైడ్, నీరు, శక్తి విడుదలవుతాయి. శ్వాసక్రియను కింది విధంగా సూచిస్తారు.

$C_6H_{12}O_6 + 6O_2 + 6H_2O$ ® $6CO_2 + 12H_2O$ + 686 కి.కేలరీల శక్తి

### లక్షణాలు:

- శ్వాసక్రియ ఒక ఆక్సీకరణ క్రియ. దీన్ని దహన క్రియతో పోల్చవచ్చు. శ్వాసక్రియలో శక్తి దశలవారీగా విడుదలైతే, దహన క్రియలో ఒకేసారి విడుదలవుతుంది.
- శ్వాసక్రియ ఒక శక్తి మోచక చర్య. దీనివల్ల జీవుల్లో శక్తి ఏర్పడుతుంది.
- శ్వాసక్రియ ఒక విచ్ఛిన్నక్రియ.
- శ్వాసక్రియలో కార్బన్ డై ఆక్సైడ్ విడుదలవుతుంది. ఈ క్రియలో ఆక్సిజన్‌ను గ్రహించవచ్చు లేదా గ్రహించకపోవచ్చు.
- వైరస్‌లు శ్వాసక్రియ జరపలేవు.
- అభివృద్ధి చెందిన మొక్కలు, జంతువుల్లో వాయుసహిత శ్వాసక్రియ జరుగుతుంది.
- అభివృద్ధి చెందని జీవులైన బ్యాక్టీరియా, నీలి ఆకుపచ్చ శైవలాలు, ఈస్టు శిలీంధ్రంలో అవాయు శ్వాసక్రియ జరుగుతుంది.
- మెదడుకు 5 – 7 సెకన్లపాటు ఆక్సిజన్ సరఫరా జరగకపోతే ఆ వ్యక్తి మరణిస్తాడు. ఉరితీసినపుడు మెదడుకు రక్తం ద్వారా ఆక్సిజన్ అందదు. మెడలోని హయాయిడ్ ఎముక విరుగుతుంది. ఈ కారణాల వల్లే మనిషి చనిపోతాడు.
- మెదడుకు ఆక్సిజన్ సరఫరా తగ్గినపుడు ఆవలింతలు వస్తాయి.
- శరీరం మొత్తం బరువులో మెదడు బరువు రెండు శాతం మాత్రమే. కానీ అది శరీరం తీసుకొనే మొత్తం ఆక్సిజన్‌లో 20 శాతాన్ని వినియోగించుకుంటుంది
- సాధారణ మానవుడు నిమిషానికి 1.5 లీటర్ల ఆక్సిజన్‌ను తీసుకుంటాడు. చిన్న పిల్లలకు నిమిషానికి 3 లీటర్ల ఆక్సిజన్ అవసరం. క్రీడాకారులు నిమిషానికి 4 లీటర్ల ఆక్సిజన్ తీసుకుంటారు.
- నీటిలో కరిగి ఉన్న ఆక్సిజన్ పరిమాణం 4 మి.గ్రా./లీ. కంటే తక్కువ ఉండకూడదు.
- కృత్రిమ శ్వాసను అందించేందుకు వాడే ఆక్సిజన్ సిలిండర్‌లో నైట్రోజన్, ఆక్సిజన్ మిశ్రమం ఉంటుంది. లేదా 10 శాతం కార్బన్ డై ఆక్సైడ్, 90 శాతం ఆక్సిజన్ (కార్బొజైన్ మిశ్రమం) ఉంటుంది.
- శ్వాసక్రియలో ఆక్సిజన్, కార్బన్ డై ఆక్సైడ్ వాయువుల మార్పిడి జరుగుతుంది.
- మానవ శరీరంలో అత్యధికంగా లభించే వాయువు ఆక్సిజన్.

### శ్వాసక్రియ- దశలు

శ్వాసక్రియ మూడు దశల్లో జరుగుతుంది. అవి

**బాహ్య శ్వాసక్రియ:** శ్వాసాంగాల ద్వారా గ్రహించిన ఆక్సిజన్‌ను రక్తంలోకి, రక్తంలోని కార్బన్ డై ఆక్సైడ్‌ను బయటకు పంపడాన్ని బాహ్య శ్వాసక్రియ అంటారు. దీన్నే వెంటిలేషన్ (వాయు ప్రసరణం) అని కూడా అంటారు. ఇది శ్వాసక్రియలో మొదటి దశ.

**ప్రసరణ దశ:** ఈ దశలో రక్తంలోని హిమోగ్లోబిన్ ద్వారా ఆక్సిజన్ శరీరంలోని వివిధ కణాలకు రవాణా అవుతుంది. కార్బన్ డై ఆక్సైడ్ వ్యతిరేక దిశలో రవాణా అవుతుంది. ఇది రెండో దశ.

**అంతర శ్వాసక్రియ/ఆక్సీకరణ క్రియ:** కణాలు ఆక్సిజన్‌ను గ్రహించి కార్బన్ డై ఆక్సైడ్‌ను విడుదల చేసే క్రియను అంతర శ్వాసక్రియ/కణ శ్వాసక్రియ/శక్తి విడుదల అంటారు. ఇది రక్తం, కణజాలాల మధ్య జరిగే వాయువుల మార్పిడి.

- శ్వాసక్రియను నిర్వర్తించే కణాంగం మైటోకాండ్రియా. ఇందులో శక్తి నిల్వ ఉంటుంది. కాబట్టి మైటోకాండ్రియాలను కణశక్తి భాండాగారాలు అంటారు.
- ATP అనేది అధిక శక్తి బంధాలున్న అణువు. శక్తి ATPల రూపంలో నిల్వ ఉంటుంది. ATPని ఎనర్జీ కరెన్సీ అంటారు.
- మైటోకాండ్రియాలో శక్తి ఉత్పత్తి అయ్యే ప్రక్రియ ఆక్సీకరణ ఫాస్ఫారిలేషన్.

**గమనిక:** ఒక గ్లూకోజ్ అణువు వాయుసహిత శ్వాసక్రియలో పూర్తిగా ఆక్సీకరణం చెందినపుడు 36 లేదా 38 ATP అణువులు ఏర్పడతాయని భావించేవారు. కానీ 30 లేదా 32 ATP అణువులు మాత్రమే ఏర్పడతాయని ఇటీవలి పరిశోధనల ద్వారా తేలింది.

### శ్వాసక్రియ రకాలు

శ్వాసక్రియ రెండు రకాలు. అవి..

**వాయు శ్వాసక్రియ:** వాతావరణంలోని ఆక్సిజన్ సహాయంతో గ్లూకోజ్ సంపూర్ణంగా విచ్ఛిన్నం చెందటం.

$C_6H_{12}O_6 + 6O_2 + 6H_2O$ ® $CO_2 + 12H_2O$ + 686 కి.కేలరీల శక్తి

ఈ ప్రక్రియ ఉన్నత శ్రేణి మొక్కలు, జంతుకణాల్లో జరుగుతుంది.

**అవాయు శ్వాసక్రియ:** ఆక్సిజన్ లేకుండా గ్లూకోజ్ పాక్షికంగా విచ్ఛిన్నం చెందుతుంది. ఉదా. బ్యాక్టీరియాలు (బాసిల్లస్, క్లాస్ట్రీడియం), నీలిఆకుపచ్చ శైవలాలు (అనబినా, నాస్టాక్).

- ఈస్ట్ అనే శిలీంధ్రం, మొలకెత్తే విత్తనాలు, కండరాల్లో జరిగే శ్వాసక్రియ.

$C_6H_{12}O_6 \rightarrow 2CO_2 + 2\ C_2H_5OH$ (ఇథనాల్) + 2ATP/56కి.కేలరీ (ఈస్ట్‌లో)

$C_6H_{12}O_6 \rightarrow 2C_3H_6O_3$ + (లాక్టికామ్లం) + 2ATP/56 కి.కేలరీ (వేగంగా సంకోచించే కండరంలో)

**గమనిక:** వేగంగా సంకోచించే కండరాల్లో లాక్టికామ్లం ఏర్పడటం వల్ల కండరాలు త్వరగా అలసిపోవడాన్ని 'కండర గ్లాని' అంటారు.

- అవాయు శ్వాసక్రియనే కిణ్వనం అని అంటారు. కిణ్వన ప్రక్రియను ఉపయోగించి చక్కెర పదార్థాలను సూక్ష్మజీవుల సమక్షంలో పులియబెట్టి ఆల్కహాల్ తయారు చేస్తారు.
- ఈస్ట్ శిలీంధ్రాల నుంచి వేరుచేసిన ఎంజైమ్ జైమేజ్. ఈస్ట్ పారిశ్రామికంగా అతి ముఖ్యమైంది. దీని లాభాలు..
  1. ద్రాక్ష, చక్కెర పదార్థాల నుంచి ఆల్కహాల్ తయారీ.
  2. ఇడ్లీ, దోశ పిండి పులియ బెట్టడం.
  3. బ్రెడ్, కేక్స్ లాంటి బేకరీ పరిశ్రమల్లో ఈస్ట్‌ను ఉపయోగిస్తారు. బ్రెడ్‌పై రంధ్రాలు ఏర్పడటానికి, బ్రెడ్ మెత్తగా ఉండటానికి అవాయు శ్వాసక్రియలో కార్బన్ డై ఆక్సైడ్ బయటకు రావడమే కారణం. రొట్టెలను బేకింగ్(వేడి) చేయటం వల్ల ఆల్కహాల్ ఆవిరవుతుంది.

### శ్వాసక్రియ విధానం

ఊపిరితిత్తులలో జరిగే శ్వాసక్రియనే పుపుస శ్వాసక్రియ అంటారు. ఇది రెండు దశల్లో జరుగుతుంది.

1. **ఉచ్ఛ్వాసం:** వాతావరణం నుంచి గాలిని ఊపిరితిత్తుల్లోకి పీల్చుకోవడాన్నే ఉచ్ఛ్వాసం అంటారు. పీల్చే గాలిలో ఆక్సిజన్ 21 శాతం, కార్బన్ డై ఆక్సైడ్ 0.03 శాతం ఉంటాయి.
2. **నిచ్ఛ్వాసం:** ఊపిరితిత్తుల నుంచి గాలిని బయటకు పంపడాన్నే నిచ్ఛ్వాసం అంటారు. బయటకు వదిలే గాలిలో ఆక్సిజన్ 16 శాతం, కార్బన్ డై ఆక్సైడ్ 4.4 శాతం ఉంటాయి. పీల్చే, వదిలే గాలిలో నైట్రోజన్ 78.048 శాతం ఉంటుంది. నైట్రోజన్‌కు రంగు, రుచి, వాసన ఉండదు.

- సముద్ర అంతర్భాగంలో శ్వాసక్రియ కోసం ఆక్సిజన్, నైట్రోజన్ మిశ్రమాన్ని ఉపయోగిస్తారు.
- మానవునిలో శ్వాసక్రియ ఒక అసంకల్పిత, అనియంత్రిత చర్య.
- శ్వాసక్రియను మజ్జాముఖం(మెడుల్లా అబ్లాంగేటా) నియంత్రిస్తుంది.
- శ్వాసక్రియకు పురుషుల్లో డయాఫ్రం (విభాజక పటలం), స్త్రీలలో పక్కటెముకలు సహాయపడతాయి.
- ఎత్తుకు వెళ్లే కొద్దీ శ్వాసక్రియ వేగం పెరుగుతుంది. అందుకే ఎత్తయిన ప్రాంతాల్లోని జీవుల్లో ఎర్రరక్త కణాలు అధికంగా ఉంటాయి.

### మానవుని శ్వాసక్రియ నిర్మాణం:

మానవుని శ్వాసక్రియలో ఏడు భాగాలు ఉంటాయి. అవి ముక్కు (నాసిక), గ్రసని, స్వరపేటిక, వాయునాళం, శ్వాసనాళం, శ్వాసనాళికలు– వాయుగోణులు, ఊపిరితిత్తులు.

**1. ముక్కు (నాసిక):** ఇది శ్వాసవ్యవస్థలో మొదటి భాగం. ముక్కు ద్వారా గాలి లోపలికి ప్రవేశిస్తుంది. నాసికలో రెండు నాసికా కుహరాలు ఉంటాయి. నాసికా కుహరాన్ని, అస్యకుహరాన్ని వేరు చేసే మృదులాస్థి నిర్మాణమే అంగిలి. అంగిలి ఉండటం క్షీరదాల ముఖ్యలక్షణం. పాములోని ఘ్రాణ గ్రాహకాన్ని జాకబ్‌సన్ అవయవం అంటారు. ఘ్రాణ గ్రాహకాలు పాములు, ఎలుకలు, కుక్కల్లో ఎక్కువగా అభివృద్ధి చెందాయి. కుక్కల ఘ్రాణ గ్రాహకం మనిషి కంటే 40 రెట్లు ఎక్కువ. అందుకే నేరస్తులను పట్టుకోవడానికి వీటిని ఉపయోగిస్తారు.

**2. గ్రసని:** ఇది వాయు, ఆహారమార్గాల కూడలి. గ్రసని కంఠబిలం ద్వారా స్వరపేటికలోకి తెరచుకుంటుంది. కంఠబిలం మీద మృదులాస్థితో ఏర్పడిన ఉపజిహ్వక మూతలా ఉంటుంది. ఆహారం స్వరపేటికలోకి పోకుండా ఇది అడ్డుకుంటుంది.

**3. ధ్వనిపేటిక /స్వరపేటిక:** ఇది వాయునాళం మొదటిభాగం. స్వరపేటిక లో ఒక జత స్వరతంత్రులు ఉంటాయి. ఇవి శబ్దాన్ని ఉత్పత్తి చేస్తాయి. పురుషుల స్వరపేటిక స్త్రీల స్వరపేటిక కంటే పొడవుగా, మందంగా ఉంటుంది. కాబట్టి పురుషుల స్వరం గంభీరంగా ఉంటుంది. స్వరకోశాల పౌనఃపున్యం తక్కువ ఉండి, కంపనపరిమితి ఎక్కువగా ఉండటం వల్ల మగవారి స్వరం, సింహం గర్జన గంభీరంగా ఉంటాయి.

- స్వరకోశాల పౌనఃపున్యం ఎక్కువ, కంపన పరిమితి తక్కువగా ఉండటం వల్ల చిన్నపిల్లలు, స్త్రీల గొంతు కీచుగా ఉంటుంది. ధ్వని పౌనఃపున్యం పెరిగితే కీచుమనే శబ్దం వస్తుంది. ఉదా: దోమ, ఈగ.
- పక్షుల్లో 'శబ్దని' వల్ల శబ్దం ఉత్పత్తి అవుతుంది.

**4. వాయునాళం:** ఇది గాలి గొట్టం. దీనిలో 'C' ఆకారపు మృదులాస్థి ఉంగరాలు ఉంటాయి. కప్పలో మెడ లేకపోవడం వల్ల వాయునాళం లేదు. పెంగ్విన్ పక్షుల్లో రెండు వాయునాళాలు ఉంటాయి. బొద్దింకలో వాయునాళం శ్వాసక్రియ జరుపుతుంది.

**5. శ్వాసనాళం:** వాయునాళం ఛాతిలోకి ప్రయాణించి రెండు శ్వాసనాళాలుగా విడిపోతుంది.

**6. శ్వాసనాళికలు:** ప్రతి శ్వాసనాళం ఊపిరితిత్తిలో ప్రవేశించి తిరిగి విభజన చెంది అనేక శ్వాసనాళికలను ఏర్పరుస్తుంది. శ్వాసనాళం, శ్వాసనాళికలు, వాయుకోశ గోణులు కలిసి తలకిందులుగా ఉండే శ్వాసవృక్షాన్ని ఏర్పరుస్తాయి.

**7. ఊపిరితిత్తులు:** ఊపిరితిత్తుల అధ్యయాన్ని ప్లూరాలజీ/ పల్మనాలజీ అంటారు. ఇవి 950 గ్రాముల బరువు ఉంటాయి. మానవ శరీరంలో రేడియోధార్మిక ప్రభావానికి మొదట గురయ్యే అవయవం ఊపిరితిత్తులు. ఉరఃకుహరంలో స్పాంజి మాదిరి స్థితిస్థాపక శక్తి ఉన్న రెండు ఊపిరితిత్తులు ఉంటాయి. కుడి ఊపిరితిత్తి పెద్దదిగా ఉంటుంది. రెండు ఊపిరితిత్తుల్లో కలిపి సుమారు 60 కోట్ల వాయుగోణులు ఉంటాయి. వాయుగోణులు ఊపిరితిత్తుల నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణాలు. వాయుగోణుల్లో వాయు మార్పిడి జరుగుతుంది. ఊపిరితిత్తుల్లో శుభ్రపడిన రక్తం, పుపుస సిర ద్వారా ఎడమ కర్ణిక, ఎడమ జఠరికలను చేరి మహాధమని ద్వారా శరీరంలోని అన్ని భాగాలకు సరఫరా అవుతుంది.

### గతంలో అడిగిన ప్రశ్నలు

1. ఆక్సిజన్ ట్యూబ్‌లో కృత్రిమ శ్వాసక్రియకు ఆక్సిజన్‌తోపాటు ఏ వాయువును వాడతారు?
   1) నత్రజని  2) హీలియం
   3) ఆర్గాన్
   4) బొగ్గుపులుసు వాయువు
2. వర్చువల్ వాటర్ అంటే?
   1) సముద్రం నుంచి లభించే తాగునీరు
   2) బోరుబావి నుంచి లభించే నీరు
   3) ఒక ఉత్పత్తి తాను ఉత్పత్తిగా మారే ప్రక్రియలో వినియోగించుకునే నీరు
   4) మనిషి లేదా జంతువు శరీరంలో ఉండే నీటి పరిమాణం
3. శాస్త్రీయంగా పులియబెట్టడమంటే?
   1) ఆక్సిజన్‌లో చక్కెరను అసంపూర్ణంగా ఆక్సీకరణం చెందించడం
   2) ఆక్సిజన్ లేకుండా చక్కెరను సంపూర్ణంగా ఆక్సీకరణం చెందించడం
   3) ఆక్సిజన్ లేకుండా చక్కెరను అసంపూర్ణంగా ఆక్సీకరణం చెందించడం
   4) ఆక్సిజన్‌లో చక్కెరను సంపూర్ణంగా ఆక్సీకరణం చెందించడం
4. సిరా రక్తాన్ని ఆక్సిజన్ కోసం ఊపిరితిత్తులకు చేరవేసేది ఏది?
   1) పుపుస సిరలు
   2) పుపుస ధమనులు
   3) కుడి జఠరిక
   4) మహాసిర
5. గాలిలో 78 శాతం ఉండేది?
   1) ఆక్సిజన్
   2) కార్బన్ డై ఆక్సైడ్
   3) కార్బన్ మోనాక్సైడ్
   4) నైట్రోజన్
6. సగటు మనిషి ఊపిరితిత్తుల్లో ఎన్ని లీటర్ల గాలి ఉంటుంది?
   1) 2 లీటర్లు  2) 3 లీటర్లు
   3) 4 లీటర్లు  5) 1 లీటరు

**సమాధానాలు**

1) 1  2) 3  3) 3  4) 2
5) 4  6) 1.

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com



# రైతాంగ పోరాటం ఫలితంగానే భూసంస్కరణలు!!

## భూసంస్కరణలు

### ఎం.ఎస్. భరుచా కమిటీ

హైదరాబాద్ స్టేట్‌లో కౌలు రైతుల, వ్యవసాయ రంగ పరిస్థితులను తెలుసుకోవడానికి రెవెన్యూ శాఖ 1937లో ఎం.ఎస్.భరుచా అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ కౌలుదారుల స్థితిగతులను పరిశీలించి, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాలని సూచించింది. లేని పక్షంలో వ్యవసాయ రంగానికి, దేశానికి ఇబ్బందికరమని హెచ్చరించింది. అవసరమైన మార్పులను సూచిస్తూ కౌలుదారీ చట్టం నమూనాను సూచించింది. ఈ కమిటీ సూచనలకు అనుగుణంగా 1944లో 'హైదరాబాద్ ఆసామీ షక్మి చట్టం' అమల్లోకి వచ్చింది.

### ఆసామీ షక్మి చట్టంలోని ముఖ్యాంశాలు

ఈ చట్టం ప్రకారం.. వరుసగా ఆరేళ్ల పాటు భూమిని కౌలుకు తీసుకొని సేద్యం చేసినవారు ఆసామీ షక్మి (రక్షిత కౌలుదార్లు) అవుతారు. చట్ట వ్యతిరేక లెవీ పద్ధతి, సెస్‌లు, పన్నులు, వెట్టి చాకిరిని ఈ చట్టం ద్వారా నిషేధించారు. ఈ చట్టం ద్వారా తీవ్ర దుష్ఫలితాలు తలెత్తాయి. భరుచా కమిటీ (1939) పరిశీలన ప్రారంభించిన కాలం నుంచే భూస్వాములు కౌలుదార్లను వెళ్లగొట్టారు. తమకున్న అధికార బలంతో అధిక కౌలురేట్లను పొందగలిగారు. ఓ విధంగా ఈ చట్టం నిరుపయోగమైందని చెప్పొచ్చు. 1901–21 మధ్యకాలంలో కౌలుదార్ల సంఖ్య 40 వేల నుంచి 7.62 లక్షలకు పెరగ్గా.. 1931లో వీరి సంఖ్య 4.41 లక్షలకు తగ్గింది. చట్టపరమైన హక్కులను పొందాలనుకున్న జాగీర్దారులు, పెద్ద భూస్వాముల ఆర్థిక, సాంఘిక బలం వల్ల ఈ చట్టం అమల్లోకి రాలేకపోయింది.



**వ్యవసాయం, సంబంధిత రంగాల్లో విప్లవాత్మక మార్పులు భూ సంస్కరణల ద్వారానే సాధ్యమవుతాయని కాంగ్రెస్ పార్టీ భావించింది. దీనికి అనుగుణంగా 1919 నుంచి అనేక తీర్మానాలు చేసింది. అందువల్ల స్వాతంత్ర్యం వచ్చాక అధికారంలోకి రాగానే భూ సంస్కరణలు ప్రవేశపెట్టి వ్యవసాయ రంగంలో మార్పులు తెచ్చింది. ఆ రంగ అభివృద్ధికి సహాయపడింది.**

**గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం**

**జనరల్ స్టడీస్**

**తెలంగాణ ఎకానమీ**

## భూ యాజమాన్య కేంద్రీకరణ

స్వాతంత్ర్యానికి పూర్వం తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల్లో భూకేంద్రీకరణ చాలా అధికంగా ఉండేది. జమీందారీ, జాగీర్దారీ, ఇనాందారీ విధానాలే కాకుండా వడ్డీ వ్యాపారం వల్ల భూ యాజమాన్యం వ్యవసాయదారుల నుంచి వ్యవసాయం చేయని, చేయలేని వర్గాల చేతుల్లోకి పోయింది. దీనివల్ల పెద్ద కమతాల వ్యవసాయం ఎక్కువగా కౌలుదార్లు చేసేవారు. వారికి సరైన ప్రోత్సాహం లేకపోవడం వల్ల ఉత్పత్తి పెరగలేదు.

తెలంగాణలోని నల్గొండ, మహబూబ్‌నగర్, వరంగల్ జిల్లాల్లో 500 ఎకరాలకు పైగా భూమి ఉన్న పట్టాదారుల(భూస్వాములు) సంఖ్య 550. వీరి యాజమాన్యంలో.. మొత్తం సాగుబడిలో ఉన్న భూమిలో 60 నుంచి 70 శాతం వరకు ఉండేదని 1950–51లోని పరిపాలనా నివేదిక ద్వారా తెలుస్తోంది. మేజర్ ఇనాం భూములు కూడా కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమై ఉండేవి. భూ కేంద్రీకరణ వల్ల ఏర్పడే సమస్యలను పరిష్కరించడానికి భూ గరిష్ఠ పరిమితి చట్టం ఆవశ్యకత ఏర్పడింది. ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు డి.ఆర్.గాడ్గిల్ భూకమతాల గరిష్ఠ పరిమితిని సమర్థించారు.

## రైతాంగ ఉద్యమాలు

హైదరాబాద్ రాష్ట్రంలో, ప్రత్యేకించి తెలంగాణ రైతాంగం ఫ్యూడల్ దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేసింది. ఈ ప్రాంతంలో కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలను నిషేధించారు. అందువల్ల ఈ పార్టీలు రైతు లేదా వ్యవసాయ కార్మిక సంఘాలను ప్రారంభించ లేకపోయాయి. కానీ రైతాంగం ఫ్యూడల్ భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగించింది. 1920లో విస్నూరు దేశ్‌ముఖ్‌కు వ్యతిరేకంగా షేక్ బందగీ అనే ముస్లిం రైతు పోరాటం చేశాడు.

1921లో తెలుగు భాషాభిమానులు భాషాభివృద్ధి కోసం, గ్రంథాలయ స్థాపన కోసం 'ఆంధ్ర జనసంఘం' ప్రారంభించారు. 1928లో ఇది ఆంధ్ర మహాసభగా మారింది. పరిపాలనా యంత్రాంగంలో కొన్ని సంస్కరణలు చేపట్టాలని, పౌర హక్కులు కల్పించాలని, జాగీర్ రైతుల సమస్యలను పరిష్కరించాలని, పన్నులను తగ్గించాలని, వెట్టిచాకిరి రద్దు చేయాలని ఆంధ్ర మహాసభ తీర్మానాలు చేసింది. వెట్టిచాకిరి, వ్యాపారస్థుల సంఘం అనే రెండు కరపత్రాలు ప్రచురితమయ్యాయి. క్రమంగా 1940 నుంచి వామపక్ష వాదుల సంఖ్య పెరిగింది. 1945లో ఖమ్మంలో జరిగిన మహాసభలో జాగీర్దార్లు, దేశ్‌ముఖ్‌లు, నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతాంగ సాయుధ పోరాటం చేయాలని తీర్మానించారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కొనసాగిన సాయుధ పోరాటంలో రజాకార్లు, నిజాం పోలీసుల సాయుధ దాడులను తిప్పికొట్టడానికి పదివేల మందితో గ్రామదళాన్ని, రెండు వేల మంది గెరిల్లా సభ్యులతో శక్తిమంతమైన సాయుధ బలగాన్ని కమ్యూనిస్టులు నిర్మించుకోగలిగారు.

సుమారు 3000 గ్రామాల్లో 16,000 చదరపు మైళ్ల వైశాల్యంలో గ్రామసభలను ఏర్పాటు చేసి నిజాంకు విశ్వాసపాత్రులైన జాగీర్దారులు, దేశ్‌ముఖ్‌లను గ్రామాల నుంచి వెళ్లగొట్టారు. గ్రామ కమిటీల ద్వారా 10 లక్షల ఎకరాల భూమిని పునఃపంపిణీ చేశారు. వెట్టిచాకిరీ, వడ్డీ వ్యాపారం(నాగులపద్ధతి), ఇతర నిర్బంధ వసూళ్లు, నిర్బంధ లెవీ మొదలైన వాటిని రద్దు చేయటంతోపాటు బంజర భూములను పునఃపంపిణీ చేశారు. వ్యవసాయ కార్మికుల వేతనాలు పెంచారు. ఈ ప్రాంతంలో సుమారు 12 నుంచి 18 నెలల వరకు గ్రామపాలన మొత్తం రైతు కమిటీల ఆధ్వర్యంలో సాగింది. ఈ పోరాటంలో నాలుగు వేల మంది కమ్యూనిస్టులు హత్యకు గురయ్యారు. పదివేల మంది బందీలయ్యారు. 1945 నుంచి భారత సైన్యం ఈ సంస్థానంలోకి ప్రవేశించే వరకు నిజాం, రజాకార్లు, దేశ్‌ముఖ్‌లపై ఉన్న ద్వేషంతో గ్రామీణ ప్రజలు సాయుధ పోరాటానికి మద్దతు పలికారు. పోలీసు చర్య తర్వాత సాయుధ పోరాటం అవసరం లేదని కాంగ్రెస్ భావించింది. కమ్యూనిస్టుల ప్రభావాన్ని తగ్గించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించింది. భూ సంస్కరణల చట్టాలను ప్రవేశపెట్టి రైతాంగ పోరాటాలను అణగదొక్కింది. తెలంగాణ ప్రాంతంలోని రైతాంగ పోరాటాల ఫలితంగా అతి స్వల్పకాలంలోనే హైదరాబాద్ రాష్ట్రంలో విప్లవాత్మక భూ సంస్కరణ చట్టాలు అమలయ్యాయి. తెలంగాణ ప్రాంతంలో భూ సంస్కరణల చట్టాలను తీసుకొని రావడానికి రైతాంగ పోరాటాలే కారణం. నిజాంకు వ్యతిరేకంగా ఆదిలాబాద్ కోలామ్ – గోండు ఆదివాసీ గిరిజనులు కొమురం భీమ్ నాయకత్వంలో పోరాటం చేశారు. 1941లో వీరి ఆధ్వర్యంలోనే 'బాభిజరీ (జోడేఘాట్) పోరాటం' జరిగింది.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 339 ప్రకారం రాష్ట్రపతి గిరిజనుల సంక్షేమాన్ని పరిశీలిస్తారు. ఇందుకోసం ఐదేళ్లకు ఒకసారి తగిన చర్యలు తీసుకుంటారు. ఆర్టికల్ 342 ప్రకారం గిరిజనులను షెడ్యూల్డ్ ట్రైబ్ (ఎస్టీ)గా పేర్కొని వీరికి కొన్ని ప్రత్యేక అవకాశాలు కల్పించారు.

## కౌలు చెల్లింపులు - కౌలు రేట్లు

హైదరాబాద్ ప్రాంతంలో కౌలు చెల్లింపుల విధానం మూడు రకాలుగా ఉండేది.

**1. బెతాయి లేదా పంటలో భాగం (క్రాప్ షేరింగ్):** పంటలో కొంత భాగం ధాన్యాన్ని కౌలుగా చెల్లించేవారు. ఇది పంటలో 20 శాతం నుంచి 40 శాతం వరకు ఉండేది.

**2. గల్లామక్తా:** ఉత్పత్తితో సంబంధం లేకుండా, పండించిన పంటలో స్థిరమైన భాగం చెల్లించే పద్ధతి లేదా ఉత్పత్తితో సంబంధం లేకుండా ఒక ఎకరానికి కనీస మొత్తంగా ధాన్యరూపంలో చెల్లించే స్థిరమైన కౌలు. కొన్ని సందర్భాల్లో ఈ కౌలు పరిమాణం 2/3 వంతు ఉండేది.

**3. ద్రవ్య రూప కౌలు/ నగదు రూప కౌలు:** ఒక ఎకరానికి నగదు రూపంలో చెల్లించే స్థిరమైన కౌలు. ఈ కౌలు రేట్లు నికర ఉత్పత్తిలో 2/3 వంతు కంటే ఎక్కువగా ఉండేవని, నగదు రూప కౌలు భూమి అసెస్‌మెంట్ కంటే 5 నుంచి 12 రెట్లు అధికంగా ఉండేదని భరూచా కమిటీ నివేదిక తెలిపింది. ఇదిగాక భూమిని కౌలుకు తీసుకునే ముందు రెన్యువల్ కోసం అనేక నజరానాలు చెల్లించాల్సి వచ్చేది.

## రాజకీయ అంశాలు

స్వాతంత్ర్యానంతరం దేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో మొదటి దఫా (1947–1970) భూసంస్కరణలు ప్రవేశపెట్టారు. దీనికి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ విధానాలు, తీర్మానాలే ముఖ్య కారణం. 1885లో ఆవిర్భవించిన కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రాంతాల్లోని విద్యావేత్తలతో ప్రారంభమైంది. అప్పుడు పెట్టుబడిదారులు, వ్యాపారులు, మధ్య తరగతి ప్రజల సమస్యల పరిష్కారం కోసం, సివిల్ సర్వీస్ పరీక్షల నిర్వహణ, కార్పొరేషన్ అధికారాలు, శాసనసభల్లో ప్రాతినిధ్యం తదితర అంశాలపై పోరాడేవారు. 1885–1915 మధ్యకాలంలో దేశంలో పారిశ్రామికీకరణ జరపాలని, స్వదేశీ పరిశ్రమలకు రక్షణ కల్పించాలని, విదేశీ వస్తువులను బహిష్కరించాలని, స్వదేశీ వస్తువుల్నే ఉపయోగించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమాలు జరిగాయి.

గాంధీజీ రాజకీయ జీవితం 1915 తర్వాత రైతాంగం పోరాటంతో ప్రారంభమైంది. 1917–18లో బిహార్‌లోని చంపారన్ రైతుపోరాటం, ఖేడా జిల్లా రైతు విముక్తి పోరాటాలు, గ్రామీణ ప్రాంతాల్లోని బీద వర్గాల్లో చైతన్యం తీసుకొచ్చాయి. ఫలితంగా వీరంతా స్వాతంత్ర్య ఉద్యమంలో భాగస్వాములయ్యారు. భారతదేశ సమస్యలకు పరిష్కారం న్యాయవాదులు, డాక్టర్లు, ధనిక భూస్వాముల నుంచి రాదని.. ఇది రైతాంగం నుంచే వస్తుందని గాంధీజీ అభిప్రాయపడ్డారు. స్వాతంత్ర్య సముపార్జనలో గ్రామీణ రైతాంగమే ముఖ్యమైన శక్తిగా ఉండాలని, ఉంటుందని గాంధీజీ భావించారు.

సహాయ నిరాకరణ, పన్నుల నిరాకరణ, శాసనోల్లంఘన మొదలైన ఉద్యమాలు పట్టణ ప్రాంతాలకే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాలకు సైతం విస్తరించాయి. ఈ కార్యక్రమాల్లో రైతాంగం చురుగ్గా పాల్గొంది. వ్యవసాయదారుల సమస్యలను జాతీయ సమస్యలుగా అఖిల భారత జాతీయ కాంగ్రెస్ గుర్తించింది. గాంధీజీ అభిప్రాయం ప్రకారం.. స్వాతంత్ర్యం అంటే దేశాన్ని విదేశీ పాలన నుంచి విముక్తి చేయడమే కాదు. భారత పెట్టుబడిదారులు, భూస్వాముల దోపిడీ నుంచి రైతాంగాన్ని విముక్తి చేయటమే. 1919లో అమృత్‌సర్‌లో జరిగిన కాంగ్రెస్ సభలో దున్నేవారికే భూమి యాజమాన్యం కల్పించాలని, రైతులపై భాటకానికి బదులు పన్ను విధించాలని, జమీందారీ ప్రాంతాల్లోని కౌలుదార్లకు యాజమాన్య హక్కులు ఇవ్వాలని తీర్మానం చేశారు.

భూస్వాముల తొలగింపు కాంగ్రెస్ కార్యక్రమంలో ప్రధాన పాత్ర వహించాలని జవహర్‌లాల్ నెహ్రూ కోరుకున్నారు. భారతదేశ భవిష్యత్తు రైతాంగం మీదే ఆధారపడి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. 1929 మే నెలలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశం జరిగింది. దేశ ప్రజల దారిద్ర్యాన్ని తొలగించడానికి, దేశ ఆర్థిక, సామాజిక నిర్మాణంలోని అసమానతలను రూపుమాపడానికి విప్లవాత్మక మార్పులు అవసరమని ఈ సమావేశంలో తీర్మానించారు. ఇందుకు అనుగుణంగా 1931లో కరాచీలో జరిగిన కాంగ్రెస్ సభ జమీందారీ వ్యవస్థ రద్దు చేయాలని తీర్మానించింది. 1931లో లక్నో, ఫైజాపూర్‌లో ఈ అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ వ్యవసాయ పథకాన్ని రూపొందించింది.

1936 ఎన్నికల మ్యానిఫెస్టోలో భూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిచ్చారు. ఎన్నికల తర్వాత వివిధ రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఆ పార్టీ ఏర్పాటు చేసిన ప్రభుత్వాలు.. బిహార్‌లో కౌలు భాటకాన్ని తగ్గించడం, ఉత్తరప్రదేశ్‌లో కౌలు భాటకాలు, పాత బాకీలపై, రుణాలపై మారిటోరియం విధించడం, మధ్యప్రదేశ్‌లో కౌలుదారులకు రక్షణ కల్పించడం వరకే పరిమితమయ్యాయి. 1946 ఎన్నికల మ్యానిఫెస్టోలో కూడా మధ్యవర్తులను తొలగిస్తామని తెలిపారు. మధ్యవర్తుల హక్కులను తొలగిస్తున్నందువల్ల వారికి సరైన పరిహారం ఇస్తామని హామీ ఇచ్చారు. స్వాతంత్ర్యం తర్వాత జైపూర్ కాంగ్రెస్ మహాసభలో జె.సి.కుమారప్ప అధ్యక్షతన వ్యవసాయ సంస్కరణల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ సూచనల ఆధారంగా వివిధ రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు వివిధ రకాల భూ సంస్కరణల చట్టాలు తీసుకొచ్చాయి.

హైదరాబాద్ ప్రాంతంలో స్వాతంత్ర్యానికి పూర్వం ప్రజలకు ఎటువంటి పౌరహక్కులు ఉండేవికావు. నిజాం ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని గుర్తించపోవడమే గాక, 1946 వరకు నిషేధించింది. అందువల్ల ఈ ప్రాంతంలోని కాంగ్రెస్ వాదులంతా సంఘటితం కాలేకపోయారు. దీనికి ప్రత్యామ్నాయంగా ఆర్యసమాజ్, ఆంధ్ర జనసంఘం మొదలైన సంఘాలు తెలంగాణ ప్రజల్లో చైతన్యం తీసుకుని రావడానికి ప్రయత్నించాయి. తెలంగాణ ప్రాంతంలో 1948కు ముందు కాంగ్రెస్ ప్రభావం తక్కువగా ఉన్నప్పటికీ అధికారంలో వచ్చాక భూ సంస్కరణ చట్టాల రూపకల్పన, అమలు చేయడంలో ఆ పార్టీ ప్రధానపాత్ర పోషించింది. వ్యవసాయం, సంబంధిత రంగాల్లో విప్లవాత్మక మార్పులు భూ సంస్కరణల ద్వారానే సాధ్యమవుతాయని 1919 నుంచి కాంగ్రెస్ అనేక తీర్మానాలు చేసింది. అందువల్ల స్వాతంత్ర్యం వచ్చాక అధికారంలోకి రాగానే భూ సంస్కరణలు ప్రవేశపెట్టి వ్యవసాయ రంగంలో మార్పులు తెచ్చి, ఆ రంగ అభివృద్ధికి సహాయపడింది.

---


# Router is used in which layer?

**ISO/OSI MODEL IN COMMUNICATION NETWORKS**

In the late 1970s, two projects began independently, with the same goal: to define a unifying standard for the architecture of networking systems. One was administered by the International Organization for Standardization (ISO), while the other was undertaken by the International Telegraph and Telephone Consultative Committee (CCITT). These two international standards bodies each developed a document that defined similar networking models. In 1983, these two documents were merged to form a standard called The Basic Reference Model for Open Systems Interconnection. The concept of a seven-layer model was provided by the work of Charles Bachman at Honeywell Information Services

The ISO-OSI model consists of seven layer architecture. It defines seven layers or levels in a complete communication system.

| | |
|---|---|
| Layer 7 | Application |
| Layer 6 | Presentation |
| Layer 5 | Session |
| Layer 4 | Transport |
| Layer 3 | Network |
| Layer 2 | Data Link |
| Layer 1 | Physical |



**BANK EXAMS**

**COMPUTER AWARENESS**

### Layer 1: The Physical Layer

The bottom most layer of the OSI model is the physical layer. It addresses the physical characteristics of the network i.e., it activates, maintain and deactivate the physical connection. Voltages and data rates needed for transmission. In this layer data will be in the form of electronic signals called bit stream (0 and 1). Devices used in this layer are Repeater and Hub.

### Layer 2: Data Link Layer

Data Link Layer is the second layer in the OSI model. In data link layer data is transformed in the form of frames. In this layer devices like Switch and Bridge are used.

IEEE 802 divides the data link layer into two sub layers:

1) Media Access Control (MAC) layer: It contains the address of each device on a network which is assigned to the device during its manufacturing.

2) Logical Link Control (LLC) layer: In this layer the redundant data and error data can be detected using cyclic redundancy check.

### Layer 3: The Network Layer

This layer provides the functional & procedural means of transferring variable length data sequences (called datagram's) from one node to another connected to the same network. In this layer router is used to connect devices of different networks. It routes the signal through different channels to the other end. It acts as a network controller. It decides by which route data should take. It divides the outgoing messages into packets and to assemble incoming packets into messages for higher levels.

### Layer 4: Transport Layer

The main purpose of transport layer is to ensure that packets are moved over the network without errors and data loss. It decides if data transmission should be on parallel path or single path. Functions such as multiplexing, segmenting or splitting on the data done by layer four that is transport layer. Transport layer breaks the message (data) into small units so that they are handled more efficiently by the network layer.

### Layer 5: The Session Layer

Session layer manages and synchronize the conversation between two different applications. Transfer of data from one destination to another session layer streams of data are marked and are resynchronized properly, so that the ends of the messages are not cut prematurely and data loss is avoided. In session layer during large file transfers it maintains check points.

### Layer 6: The presentation Layer

Presentation layer takes concern that the data is sent in such a way that the receiver will recognize the information (data) and will be able to use the data. Data encryption, decryption, compression and decompression is done in the presentation layer.

### Layer 7: Application Layer

It is the top layer. Manipulation of data (information) in various ways is done in this layer. Transferring of files disturbing the results to the user is also done in this layer. Mail services, directory services, network resource etc are services provided by application layer.

### PREVIOUS QUESTIONS ON ISO/OSI MODEL

1. In which layer data will be in the form of bit stream
   a) Physical layer b) Data link layer
   c) Application layer
   d) Network layer e) Session layer
2. Data encryption and decryption is done in which layer
   a) Network layer b) Physical layer
   c) Transport layer
   d) Presentation layer
   e) None of these
3. OSI Stands for
   a) Open Source Interconnect
   b) Open System Interconnect
   c) Open Systems Interconnection
   d) Open Sources Interconnected
   e) None of these
4. ISO stands for
   a) International Standardization Organization
   b) International Standard Organization
   c) International Standard for Organization
   d) International Organization for Standardization
   e) None of These
5. MAC layer is a sub layer of ________ layer
   a) Physical layer b) Data link layer
   c) Application layer
   d) Network layer e) Session layer
6. Repeater is used in which layer
   a) Network layer b) Physical layer
   c) Transport layer
   d) Presentation layer
   e) None of these
7. Router is used in which layer
   a) Physical layer b) Data link layer
   c) Application layer
   d) Network layer e) None of these
8. Cyclic Redundancy Check is done in which layer
   a) Network layer b) Physical layer
   c) Transport layer
   d) Presentation layer
   e) LLC Layer
9. Check points are maintained ___ layer
   a) Physical layer b) Data link layer
   c) Application layer
   d) Network layer e) Session layer
10. IPX stands for __________
    a) Internet Packet Exchange
    b) Internet Protocol Exchange
    c) Internetwork Packet Exchange
    d) Intranet Protocol Exchange
    e) None of these
11. Which protocol is considered as connectionless protocol?
    a) SMTP b) FTP c) TCP
    d) UDP e) IP
12. IP protocol is used in which layer
    a) Physical layer b) Data link layer
    c) Application layer
    d) Network layer
    e) None of these
13. Bridge is used in which layer
    a) Session layer
    b) Physical layer
    c) Application layer
    d) Network layer
    e) Data link layer
14. The concept of OSI seven layers was proposed by_________
    a) Charles Babbage
    b) Von Neumann c) Lovelace
    d) Hopper e) Charles Bachman
15. LLC stands for
    a) Logic Layer Control
    b) Logical Control Layer
    c) Logic Link Control Layer
    d) Logic Links Centre Layer
    e) None of These

**Answers:**
1) a; 2) d; 3) c; 4) d; 5) b; 6) b; 7) d; 8) e; 9) e; 10) c; 11) d; 12) d; 13) e; 14) e; 15) c.

### Model Questions on Computer Networks

1. The Internet began with the development of
   a) USENET b) ARPANET
   c) Ethernet d) Intranet
   e) None of these
2. A global network made up of thousands of privately owned computers and networks is called the:
   a) World Wide Web
   b) Internet
   c) Specialized search engine
   d) Internet2 e) None of these
3. A peer-to-peer LAN is an appropriate network architecture for__
   a) The Internet
   b) Home network
   c) Network requiring a server with shared resources
   d) wide area network
   e) None of these
4. What is a serial port that adds a direct connection to a network?
   a) FireWire b) NIC
   c) USB d) Server
   e) None of these
5. The_________ runs the front-end applications software in a network.
   a) Client b) Database
   c) Server d) USB
   e) None of these
6. This device is used to connect your computer with a telephone line, so that can access information from other servers and ordinary users too, said device is called ___________
   a) Modem b) Set Top Box
   c) LAN Card
   d) UPS e) None of these
7. Device on one network can communicate with devices on another network via_______
   a) File Server b) Utility Server
   c) Printer Server
   d) Gateway e) None of these
8. Which of the following will connect you to the Internet?
   a) An commercial online service
   b) An internet service provider
   c) A network connection
   d) All of the above
   e) None of these
9. The word FTP stands for______
   a) File Translate Protocol
   b) File Transits Protocol
   c) File Typing Protocol
   d) File Transfer Protocol
   e) None of these
10. _____ is a set of rules computers utilize to talk to each other.
    a) Protocol b) Syntax
    c) DOS command
    d) HTML
    e) None of these
11. Which type of transmission media is acknowledged as regular telephone wire?
    a) Wi-Fi b) Twisted-pair wire
    c) Fiber optic cable
    d) Coaxial cable e) None of these
12. What is the idea of a firewall on a computer?
    a) To protect a computer from unauthorized access
    b) To protect a computer in case of fire
    c) To protect a computer from spam
    d) All of the above
    e) None of these

**Answers:**
1) b; 2) b; 3) b; 4) b; 5) a; 6) a; 7) d; 8) b; 9) d; 10) a; 11) b; 12) a.

# టారిఫ్‌‌లతో మార్కెట్ డౌన్

- 548 పాయింట్లు పడిన సెన్సెక్స్
- 178 పాయింట్లు తగ్గిన నిఫ్టీ



**ముంబై:** వరుసగా నాలుగో రోజూ ఈక్విటీ మార్కెట్లు నష్టపోయాయి. యూఎస్ టారిఫ్‌‌లపై ఆందోళనలు, ఫారిన్ ఫండ్స్ వెళ్లిపోతూనే ఉండటం, అమ్మకాల ఒత్తిళ్ల వల్ల సెన్సెక్స్ సెసెక్స్ 548.39 పాయింట్లు తగ్గి 77,311.80 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో ఇది 757 పాయింట్ల వరకు నష్టపోయింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 178.35 పాయింట్లు నష్టపోయి 23,381.60 వద్ద సెటిలయింది. టారిఫ్‌‌లు పెంచుతామని యూఎస్ బెదిరించడంతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ దెబ్బతిందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ అన్నారు. సెన్సెక్స్ నుంచి పవర్‌‌‌‌గ్రిడ్, టాటా స్టీల్, జొమాటో, టైటాన్, బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎన్టీపీసీ, టాటా మోటార్స్ నష్టపోయాయి. కోటక్ మహీంద్రా, ఎయిర్‌‌‌‌టెల్, హెచ్‌‌సీఎల్, టెక్ మహీంద్రా, ఐసీఐసీఐ బ్యాంక్, టీసీఎస్ నష్టపోయాయి. ఈ నాలుగు రోజుల్లో సెన్సెక్స్ 1,273 పాయింట్లు నష్టపోగా, ఇన్వెస్టర్లు రూ.7.68 లక్షల కోట్లు లాస్ అయ్యారు. ఆసియా మార్కెట్లలో సియోల్ నష్టపోగా, టోక్యో, షాంఘై, హాంగ్‌‌కాంగ్ లాభాల్లో ముగిశాయి. యూరప్ మార్కెట్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. యూఎస్ మార్కెట్లు శుక్రవారం నష్టపోయాయి.

## అమెజాన్‌‌లో వాలెంటైన్స్ డే ఆఫర్స్

**హైదరాబాద్, వెలుగు:** వాలెంటైన్స్ డే సందర్భంగా ఈ-కామర్స్ ప్లాట్‌‌ఫామ్ అమెజాన్ ప్యార్ బజార్ పేరుతో స్పెషల్ స్టోర్‌‌‌‌ను అందుబాటులోకి తెచ్చింది. ఫ్యాషన్, గృహాలంకరణ, వంటగది ఉత్పత్తులు, ఫోన్ యాక్సెసరీలపై భారీ తగ్గింపులు ఇస్తారు. ఆభరణాలపైనా ఆఫర్లు ఉన్నాయి. ధరలు కేవలం రూ. 99 నుంచి మొదలవుతాయి. ఫ్రీ డెలివరీ, క్యాష్ ఆన్‌‌ డెలివరీ, ఇబ్బందులు లేని ఐదు రోజుల రిటర్న్‌‌ వంటి సౌకర్యాలను పొందవచ్చు. యూపీఐ విధానంలో చెల్లింపులపై అదనంగా క్యాష్‌‌బ్యాక్ ఆఫర్లను కూడా పొందవచ్చని అమెజాన్ ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్ జహీద్ ఖాన్ అన్నారు.

## ఎల్గీ నుంచి స్టెబిలైజర్ టెక్నాలజీ కంప్రెసర్లు

**హైదరాబాద్, వెలుగు:** ఇండస్ట్రియల్ ఎయిర్ కంప్రెసర్లు తయారు చేసే ఎల్గీ టెక్నాలజీస్ ‘స్టెబిలైజర్’ టెక్నాలజీ ఆధారిత కంప్రెసర్లను ప్రారంభించినట్టు ప్రకటించింది. ఫ్యాక్టరీల్లో/ప్లాంట్లలో గాలి డిమాండ్‌‌ను పరిష్కరించడానికి, హెచ్చుతగ్గుల సమస్యల పరిష్కారానికి ఇది ఉపయోగపడుతాయి. లోడ్/అన్‌‌లోడ్ సైకిల్స్ వల్ల ఏర్పడే సమస్యలను తొలగిస్తాయి. స్టెబిలైజర్ సిస్టమ్ రీసర్క్యులేట్ అండ్ రికవర్ పద్ధతిలో పనిచేస్తుంది. ఇది కంప్రెసర్ సామర్థ్యాన్ని ప్లాంట్ గాలి అవసరానికి అనుగుణంగా మారుస్తుంది. ఎయిర్‌‌‌‌ఫ్లోలను కంట్రోల్‌‌ చేయడం వల్ల లోడ్/అన్‌‌లోడ్ సైకిల్స్‌‌ను తగ్గించి కంప్రెసర్ జీవిత కాలాన్ని పొడగిస్తుంది.

## రిక్తం గ్రూప్ నుంచి జెడ్ ఇంటర్వ్యూ ఏఐ



**హైదరాబాద్, వెలుగు:** ఉద్యోగుల నియామకాల్లో ఇబ్బందులను తొలగించేందుకు రిక్తం గ్రూప్ 'జెడ్ ఇంటర్వ్యూ ఏఐ'ను తీసుకొచ్చింది. ఈ ఏఐ ఆధారిత ప్లాట్‌‌ఫామ్ ఆటోమేటెడ్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తుంది. ఇది హెచ్‌‌ఆర్ రంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తుందని కంపెనీ తెలిపింది. హైదరాబాద్‌‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో జెడ్ ఇంటర్వ్యూ ఏఐ ఫౌండర్, సీఈవో సిద్ధరామ్ శింగశెట్టి మాట్లాడుతూ ఏఐను ఉపయోగించి నియామకాలను సులభతరం చేస్తున్నామని చెప్పారు. తమ ప్లాట్‌‌ఫారమ్ ద్వారా కంపెనీలు సమయాన్ని, వనరులను ఆదా చేసుకోవచ్చని తెలిపారు. గత పదిహేనేళ్ళుగా రిక్తమ్ టెక్నాలజీ కన్సల్టింగ్ ప్రపంచవ్యాప్తంగా టయోటా, నైకి, గూగుల్, ప్రాక్టర్ అండ్ గాంబుల్ వంటి ప్రముఖ కంపెనీలకు కన్సల్టింగ్ సేవలు అందిస్తోందని తెలిపారు. సరైన అభ్యర్థులను ఎంపిక చేయడం ఇప్పటికీ సమస్యగా ఉందని, దీనికి తమ ప్రొడక్ట్ పరిష్కారం చూపుతుందని సిద్ధరామ్ వివరించారు.

# స్టీల్, అల్యూమినియంపై 25 శాతం ట్రంప్ టారిఫ్

## అన్ని దేశాలపైనా వేస్తామని ప్రకటన

- కెనడా, మెక్సికో, చైనా, సౌత్ కొరియా, బ్రెజిల్‌‌పై ఎక్కువ ప్రభావం
- ఇండియా కంపెనీలపైనా ఎఫెక్ట్
- రెసిప్రొకల్ టారిఫ్ కూడా వేస్తామన్న యూఎస్ ప్రెసిడెంట్



**న్యూఢిల్లీ:** స్టీల్, అల్యూమినియం దిగుమతులపై అదనంగా 25 శాతం టారిఫ్ వేస్తామని యూఎస్ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఇండియాతో సహా అన్ని దేశాల నుంచి చేసుకునే దిగుమతులపై ఈ టారిఫ్‌‌లు పడనున్నాయి. దీంతో పాటు తమపై ఎక్కువ టారిఫ్‌‌లు వేస్తున్న దేశాలపై అంతేస్థాయిలో టారిఫ్‌‌లు (రెసిప్రొకల్ టారిఫ్స్) విధిస్తామని కూడా పేర్కొన్నారు. ‘యూఎస్‌‌లోకి వచ్చే ఏ స్టీల్‌‌పైనైనా 25 శాతం టారిఫ్ పడుతుంది’ అని మీడియాతో మాట్లాడుతూ పేర్కొన్నారు. అల్యూమినియం పైన కూడా వేస్తామని చెప్పారు. ‘వాళ్లు (వివిధ దేశాలు) 130 శాతం టారిఫ్ వేసినా, మన ఎటువంటి టారిఫ్‌‌లు వేయడం లేదు. ఇకపై నుంచి అలా ఉండదు’ అని అన్నారు. అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసినప్పటి నుంచే టారిఫ్ వార్‌‌‌‌కు ట్రంప్ తెరతీశారు. మెక్సికో, కెనడా నుంచి చేసుకునే అన్ని దిగుమతులపై 25 శాతం టారిఫ్ వేస్తామని మొదట ప్రకటించారు. ఆ తర్వాత ఈ నిర్ణయాన్ని 30 రోజుల పాటు వాయిదా వేశారు. చైనాపై వేసిన 10 శాతం టారిఫ్‌‌ను మాత్రం వెనక్కి తీసుకోలేదు. దీనికి స్పందనగా చైనా కూడా యూఎస్ ప్రొడక్ట్‌‌లపై 15 శాతం టారిఫ్ విధించింది. వలసలను కంట్రోల్ చేసేందుకు, ఆదాయాన్ని పెంచుకునేందుకు టారిఫ్‌‌లను ఆయుధంగా ట్రంప్ వాడుతున్నారు.

**ఇండియాకు కష్టమే**

స్టీల్, అల్యూమినియం దిగుమతులపై యూఎస్ అదనపు టారిఫ్‌‌లు వేస్తే ఇండియన్ కంపెనీలూ ఇబ్బంది పడతాయి. యూఎస్‌‌కు మన స్టీల్, అల్యూమినియం ఎగుమతులు తక్కువే అయినా, ట్రంప్ నిర్ణయంతో ఇతర సమస్యలు తలెత్తుతాయని ఎనలిస్టులు చెబుతున్నారు. ట్రంప్ టారిఫ్‌‌ల వలన యూఎస్‌‌కు జరిగే స్టీల్ ఎగుమతులు తగ్గుతాయని, ఫలితంగా మార్కెట్‌‌లో స్టీల్ సప్లయ్ పెరిగిపోతుందని పేర్కొన్నారు. అదే జరిగితే స్టీల్ రేట్లు తగ్గిపోతాయి. స్టీల్ కంపెనీల ప్రాఫిట్స్ పడిపోతాయి. ఇప్పటికే స్టీల్ దిగుమతులు పెరగడంతో ఇండియన్ మెటల్ కంపెనీలు ఇబ్బంది పడుతున్నాయి. 2023 ఏప్రిల్-సెప్టెంబర్‌‌‌‌లో 36.6 లక్షల టన్నుల స్టీల్ దిగుమతి కాగా, కిందటేడాది ఇదే టైమ్‌‌లో ఈ నెంబర్ 55.1 లక్షల టన్నులకు పెరిగింది. మరోవైపు యూఎస్‌‌ను యూరోపియన్ యూనియన్ (ఈయూ) ఫాలో అయ్యి అదనపు టారిఫ్‌‌లు వేస్తే ఇండియన్ కంపెనీలు భారీగా నష్టపోతాయి. ఇండియా అల్యూమినియం, స్టీల్ ఎగుమతుల్లో యూఎస్‌‌కు జరిగే వాటా 5 శాతం కంటే తక్కువే ఉంది. ఈసారి స్టీల్ కంటే అల్యూమినియం ఎగుమతి చేసే కంపెనీలు ఇబ్బంది పడొచ్చు. ఈ ఇండస్ట్రీ తమ మొత్తం ఎగుమతుల్లో 12 శాతాన్ని యూఎస్‌‌కు ఎక్స్‌‌పోర్ట్ చేయాలని చూస్తోంది. ట్రంప్ మొదటి టెర్మ్ అయిన 2018 లో కూడా ఇలానే టారిఫ్‌‌లు వేశారని, అప్పుడు ఇండియా అల్యూమినియం ఎగుమతులపై పెద్దగా ప్రభావం పడలేదని ఎనలిస్టులు చెబుతున్నారు.

## అమెరికా ప్రొడక్ట్‌‌లపై సుంకాలు తగ్గించనున్న ఇండియా

### మోదీ యూఎస్ పర్యటనకు ముందే ప్రకటించే అవకాశం

డొనాల్డ్ ట్రంప్ రెసిప్రొకల్ ట్యాక్స్ వేస్తామని, మంగళవారం నుంచే అవి అమల్లోకి వస్తాయని ప్రకటించడంతో మరికొన్ని యూఎస్ ప్రొడక్ట్‌‌లపై సుంకాలను తగ్గించాలని కేంద్రం చూస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 12, 13న ట్రంప్‌‌తో సమావేశం కానున్నారు. ఆయన అమెరికా పర్యటనకు ముందే సుంకాలను తగ్గించాలని కేంద్రం ప్లాన్ చేస్తోంది. తాజా బడ్జెట్‌‌లో కొన్ని యూఎస్ ప్రొడక్ట్‌‌లపై ఇప్పటికే కస్టమ్స్ డ్యూటీ తగ్గించింది. యూఎస్ ఇండియా ప్రొడక్ట్‌‌లపై సగటున 2.2 శాతం టారిఫ్ రేటు వేస్తుండగా, ఇండియా యూఎస్ ప్రొడక్ట్‌‌లపై సగటున 11 శాతం వేస్తోంది. ఈ నెంబర్ తాజా బడ్జెట్‌‌లోనే 13 శాతం నుంచి 11 శాతానికి తగ్గింది. ఈసారి మెడికల్ ఎక్విప్‌‌మెంట్లు, ఎలక్ట్రానిక్స్, కెమికల్స్‌‌పై సుంకాలు తగ్గించనున్నారు.



### అతిపెద్ద భాగస్వామి

ఇండియాకు యూఎస్ అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. 2023-24లో యూఎస్‌‌కు 77.5 బిలియన్ డాలర్ల విలువైన ప్రొడక్ట్‌‌లను ఇండియా ఎగుమతి చేసింది. మన మొత్తం ఎగుమతుల్లో 18 శాతం ఈ దేశానికే వెళుతున్నాయి. పెట్రోలియం ప్రొడక్ట్‌‌లు, ఫార్మా, మెడికల్ అప్లియెన్స్, టెక్స్‌‌టైల్, టెలికం పరికరాలు, ఎలక్ట్రానిక్ కాంపోనెంట్లు, ప్రీషియస్ స్టోన్స్ ఎక్కువగా ఎగుమతి అవుతున్నాయి. ఇండియా ఐరన్, స్టీల్, ఇతర మెటల్స్, కాయిన్స్‌‌ను కూడా ఎగుమతి చేస్తోంది. మనం చేసుకుంటున్న మొత్తం దిగుమతుల్లో యూఎస్ వాటా కేవలం 6 శాతంగానే ఉంది. క్రూడాయిల్, మిలిటరీ ఎక్విప్‌‌మెంట్లు, విమాన విడిభాగాలు, ఎలక్ట్రికల్ మెషినరీని యూఎస్ నుంచి ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్నాం.

## రూ.ఆరు వేల కోట్ల ఖర్చుతో ఆస్పత్రులు

- నిర్మించనున్న అదానీ



**న్యూఢిల్లీ:** అదానీ గ్రూపు.. అమెరికా మెడికల్ రీసెర్చ్ సంస్థ మయో క్లినిక్‌‌తో కలిసి ముంబై, అహ్మదాబాద్‌‌లలో రెండు 1,000 బెడ్ల మల్టీస్పెషాలిటీ ఆసుపత్రులను, మెడికల్ కాలేజీలను నిర్మించనుంది. ఇందుకోసం రూ.6,000 కోట్లు ఖర్చు చేయనుంది. సమాజసేవ కోసం రూ.10 వేల కోట్లు విరాళం ఇస్తామనని గౌతమ్ అదానీ గత వారం తన చిన్న కుమారుడు జీత్ వివాహం చేసుకున్నప్పుడు ప్రకటించారు. ఆస్పత్రులకు నిధులను నిధులను ఆ మొత్తం నుంచే కేటాయిస్తారు. తమ ఆస్పత్రులకు మయో క్లినిక్ సాంకేతిక నైపుణ్యాన్ని అందిస్తుందని అదానీ గ్రూప్ తెలిపింది. మనదేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సరసమైన, ప్రపంచ స్థాయి వైద్య సంరక్షణ, వైద్య విద్యను అందిస్తామని హామీ ఇచ్చింది.

## ఐస్‌‌మేక్ లాభం రూ.2.81 కోట్లు




**న్యూఢిల్లీ:** కూలింగ్ సొల్యూషన్స్ అందించే హైదరాబాద్ కంపెనీ ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ డిసెంబరుతో ముగిసిన మూడో క్వార్టర్ ఫలితాలను ప్రకటించింది. ఈసారి నికరలాభం 39శాతం మెరుగుపడి రూ.2.81 కోట్లకు చేరుకుంది. కార్యకలాపాల నుంచి వచ్చే ఆదాయం ఏడాది లెక్కన 34శాతం పెరిగి రూ.110.56 కోట్ల కు చేరుకుంది. మొత్తం ఆదాయం రూ.110.77 కోట్లకు పెరిగింది. ఇబిటా ఏడాది లెక్కన 56శాతం పెరిగి రూ.6.89 కోట్లకు, పన్నుకు ముందు లాభం (పీబీటీ) రూ.3.59 కోట్లకు పెరిగాయి. ఈ క్వార్టర్‌‌‌‌లో ఈపీఎస్ రూ.1.82లకు పెరిగింది.

# అంతర్జాతీయ వ్యాపారం

**ఒక నిర్ణీత కాలంలో ఒక దేశ ప్రజలు ప్రపంచ దేశాలతో జరిపే అన్నిరకాల కార్యకలాపాలను ద్వంద్వ పద్ధతిలో నమోదు చేసే పట్టికే విదేశీ వ్యాపార చెల్లింపుల శేషం (బీఓపీ). వస్తు ఎగుమతులు, అందించిన సేవలకు రాబడులు, దేశీయులు పొందిన మూలధన రాబడులు, రాబడి వర్గంలోను, వస్తు దిగుమతులకు చెల్లింపులు ఇతర దేశాల నుంచి పొందిన సేవల చెల్లింపులు, విదేశీయులకు బదిలీ చేసిన మూలధనం, చెల్లింపుల వర్గంలోనూ వస్తాయి.**

వస్తువుల ఎగుమతులు, దిగుమతుల గురించి తెలియజేసేది బీఓటీ. కాగా అన్నిరకాల ఆర్థిక కార్యకలాపాలను తెలియజేసేది బీఓపీ. ఇందులో రెండు ఖాతాలుంటాయి. అవి.. ఎ. కరెంట్ ఖాతా బి. మూలధన ఖాతా. వస్తువులు, సేవలు, ఆదాయం కరెంట్ ఖాతాకు సంబంధించినవి. క్లెయిమ్‌‌లు, లైబిలిటీలు, కరెంట్ ఖాతా లోటు లేదా మిగులు భర్తీ అంశాలు, మూలధన ఖాతాకు చెంది ఉంటాయి. ఈ కరెంటు, మూలధన ఖాతా వ్యవహారాలు రెండూ కలిపి బేసిక్ బ్యాలెన్స్‌‌ను చూపుతాయి. ఐఎంఎఫ్.. బీఓపీ మాన్యువల్ ప్రకారం వస్తువుల ఎగుమతులు, దిగుమతులను ఫ్రీ-ఆన్-బోర్డ్ -ఎఫ్ఓబీ (రవాణా, బీమా వ్యయం కలపకుండా ప్రకటిస్తారు. కారణం వీటిని అదృశ్య అంశాల్లో లెక్కిస్తారు) పద్ధతిలో ప్రకటిస్తారు. మన దేశంలో సమాచార అడ్డంకుల వల్ల దిగుమతులను సీఐఎఫ్ (కాస్ట్ ఇన్సూరెన్స్ అండ్ ఫ్రైట్) ప్రాతిపదికన, ఎగుమతులను ఎఫ్ఓబీ ప్రాతిపదికన ప్రకటిస్తారు.

**కరెంట్ ఖాతా:** ఇది ఫ్లో కాన్సెప్ట్. ఇందులో మూడు అంశాలు ఉన్నాయి.

**దృశ్యాంశాలు:** వస్తువుల ఎగుమతి, దిగుమతులకు సంబంధించిన అంశాలు దృశ్యాంశాలు. వస్తువుల ఎగుమతి, దిగుమతుల నమోదును తెలియజేసేది వ్యాపార శేషం (బ్యాలెన్స్ ఆఫ్ ట్రేడ్). ఇందులో వస్తువులు మాత్రమే చూపుతారు. బ్యాలెన్స్ ఆఫ్ ట్రేడ్ మూడు రకాలుగా ఉండవచ్చు. ఎ. వస్తువుల ఎగుమతులు, దిగుమతులు సమానమైతే వర్తక శేషం సమతౌల్యం. బి. దిగుమతుల కంటే ఎగుమతులు ఎక్కువగా ఉంటే వర్తక శేషం మిగులు. వర్తకపు మిగులునే అనుకూల వర్తక శేషం అంటారు. సి. ఎగుమతుల కంటే దిగుమతులు ఎక్కువైతే వర్తక శేషం లోటు. వర్తకపు లోటునే ప్రతికూల వర్తక శేషం అంటారు. ఎగుమతుల విలువ నుంచి దిగుమతుల విలువ తీసివేస్తే నికర ఎగుమతులు వస్తాయి. నికర ఎగుమతుల విలువ శూన్యం (ఎక్స్=ఎం) అయితే బీఓటీ సమతౌల్యం. నికర ఎగుమతుల విలువ పాజిటివ్‌‌గా ఉంటే (ఎక్స్>ఎం) అయితే బీఓటీ మిగులు. నికర ఎగుమతుల విలువ నెగెటివ్ అయితే (ఎక్స్<ఎం) బీఓటీ లోటు.

**అదృశ్య అంశాలు:** ఒక దేశం మరో దేశానికి అందించే, స్వీకరించే సేవలు అదృశ్య అంశాలు. ఉదాహరణకు బ్యాంకింగ్, బీమా, రవాణా, యాత్రికుల సేవలు, విదేశాల్లో చదువుతున్న విద్యార్థులు, దౌత్యకార్యాలయాలపై వ్యయం, వడ్డీ లాభాలు, డివిడెండ్లు మొదలైనవి. ఒక దేశం మరో దేశానికి సేవలందిస్తే రాబడిగాను, ఇతర దేశాల నుంచి పొందితే చెల్లింపులుగాను నమోదు చేస్తారు.

**ఏకపక్ష బదిలీలు:** ఒక దేశం నుంచి మరో దేశానికి ఏకపక్ష బదిలీలుంటాయి. ఉదాహరణకు కానుకలు, గ్రాంట్లు, విరాళాలు, నష్టపరిహారాలు, దానాలు, మానవతా చెల్లింపులు, అభివృద్ధి ఎయిడ్ మొదలైనవి. ఇవి విదేశాల నుంచి వస్తే రాబడిగాను, ఇతర దేశాలకు ఇస్తే చెల్లింపుగాను చూపుతారు. ఇవి రెండు రకాలు ప్రైవేటు బదిలీలు, ప్రభుత్వ బదిలీలు. వర్తమాన లావాదేవీలు సాధారణంగా ఒక సంవత్సరానికి లెక్కిస్తారు. కరెంట్ ఖాతాలోని లావాదేవీలు, ఆ దేశ సంపాదనా సామర్థ్యాన్ని తెలియజేస్తాయి. వర్తమాన చెల్లింపుల కంటే వర్తమాన రాబడి ఎక్కువగా ఉంటే, ఆ దేశ సంపాదనా సామర్థ్యం ఎక్కువగా ఉందని గ్రహించాలి. అలా కాకుండా ఆ దేశ వర్తమాన రాబడుల కంటే వర్తమాన చెల్లింపులు ఎక్కువగా ఉంటే ఆ దేశ సంపాదనా సామర్థ్యం తక్కువగా ఉందని గ్రహించాలి. వస్తువులు, సేవలు, ఏకపక్ష బదిలీల ఎగుమతులు, దిగుమతులకు చెందిందే కరెంట్ ఖాతా. ఈ మూడు అంశాల ఎగుమతుల విలువ దిగుమతుల కంటే ఎక్కువైతే కరెంట్ ఖాతాలో మిగులు ఉందని అర్థం.

**మూలధన ఖాతా:** వర్తమాన ఖాతాలోని మిగులు, లోటులను మూలధన ఖాతాల లావాదేవీల ద్వారా భర్తీ చేస్తారు. మూలధన ఖాతాలో స్వల్పకాలిక-దీర్ఘకాలిక రుణాలు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు - పోర్టుఫోలియో పెట్టుబడులు, విదేశీ ప్రభుత్వాలు, అంతర్జాతీయ విత్త సంస్థలు అందించే అభివృద్ధి సహాయం, బంగారం క్రయవిక్రయాలు, విదేశీ సెక్యూరిటీల కొనుగోళ్లు, అమ్మకాలు, విదేశీ మారక ద్రవ్య చలనాలు భాగాలుగా ఉంటాయి.

**బీఓపీ– అకౌంటింగ్ దృష్ట్యా సమతౌల్యం:** కరెంట్ ఖాతాలో లోటు ఏర్పడితే మూలధన ఖాతాలో మిగులు చూపడం ద్వారా కరెంట్ ఖాతాలో మిగులు ఏర్పడిన మూలధన ఖాతాలో లోటు చూపడం ద్వారా బీఓపీలో ఎల్లప్పుడూ అకౌంటింగ్ దృష్ట్యా సమతౌల్యం ఉంటుంది. అందుకే ఇది దేశ ఆర్థిక వాస్తవ స్థితిని తెలపదు. అందువల్ల బీఓపీలో లోటు అంటే కరెంట్ ఖాతాలో లోటునే పేర్కొంటారు. బీఓపీని డబుల్ ఎంట్రీ సిస్టమ్‌‌లో నమోదు చేస్తారు. కాబట్టి రాబడులు, చెల్లింపులు సమానంగా ఉంటాయి. అంటే దేశం బీఓపీ సమస్యను ఎదుర్కోదు అని అర్థం కాదు. ఒక దేశం కరెంట్ ఖాతా లోటును కలిగి ఉంటే విదేశాల నుంచి అప్పు తీసుకురావడం ద్వారా భర్తీ చేస్తారు. ఈ పరిస్థితి తరచూ పునరావృతమైతే బీఓపీ సమస్య తీవ్రమవుతుంది. అంతర్జాతీయ మార్కెట్లో అధిక వడ్డీ రేటుకు తీసుకోవాల్సి వస్తుంది.



### బీఓపీ లోటు కారణాలు

**జనాభా పెరుగుదల:** జనాభా పెరిగే కొద్దీ వినియోగం పెరగడం వల్ల ఎగుమతులు తగ్గి, దిగుమతులు పెరుగుతాయి.

**వ్యాపార చక్రాలు:** దేశంలో ద్రవ్యోల్బణ పరిస్థితులు ఏర్పడినప్పుడు ధరలు పెరిగి, ఎగుమతులు తగ్గి బీఓపీలో లోటు ఏర్పడుతుంది.

**రాజకీయ అస్థిరత:** ఒక దేశంలో రాజకీయ అస్థిరత ఏర్పడినప్పుడు అది ఉత్పత్తిపై చెడు ప్రభావం చూపి ఎగుమతులు తగ్గుతాయి.

**ప్రకృతి వైపరీత్యాలు:** ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడటం, రుతుపవనాలు విఫలం కావడం, అనావృష్టి ఏర్పడటం, అతివృష్టి కారణంగా పంటలు విఫలమవడం, క్రిముల తాకిడికి పంటలు నష్టపోవడం వల్ల ఉత్పత్తి తగ్గి ఎగుమతులు పడిపోతాయి.

**ప్రదర్శన ప్రభావం:** అంతర్జాతీయ ప్రదర్శనా ప్రభావానికి లోనుకావడం వల్ల దిగుమతులు పెరగవచ్చు.

**మాంద్యం:** మాంద్యం ఏర్పడిన దేశాలకు వస్తువులు ఎగుమతి చేసే దేశాల ఎగుమతులు తగ్గి లోటు ఏర్పడవచ్చు.

**అభిరుచులు, ఉత్పత్తి పద్ధతులు మారడం:** విదేశాల్లో ప్రజల అభిరుచులు లేదా ఉత్పత్తి పద్ధతుల్లో మార్పుల వల్ల దిగుమతులకు సంబంధించిన డిమాండ్‌‌లో మార్పులు సంభవించవచ్చు.

**పొరుగుదేశాల నుంచి పోటీ:** మన ఎగుమతులకు విదేశీ ఎగుమతుల పోటీ కూడా అసమతౌల్యానికి కారణంగా చెప్పవచ్చు. మన సంప్రదాయ వస్త్ర ఎగుమతులకు చైనా, బంగ్లాదేశ్ నుంచి మన తేయాకు ఎగుమతులకు శ్రీలంక నుంచి పోటీ ఏర్పడుతున్నది.

**ఆర్థికాభివృద్ధి కోసం దిగుమతులు:** ఆర్థికాభివృద్ధి సాధించడానికి మూలధన వస్తువులను, సాంకేతిక పరిజ్ఞానాన్ని యాజమాన్య పద్ధతులను ఎక్కువ మేరకు దిగుమతి చేసుకోవాల్సిన అవసరం ఏర్పడుతుంది.

**అసమతౌల్యంలోని రకాలు:** విదేశీ వ్యాపార చెల్లింపుల శేషంలో అసమతౌల్యం అనేక రకాలుగా ఉంటుంది. అవి.. తాత్కాలిక, చక్రీయ, దీర్ఘకాలిక, నిర్మాణాత్మక, ప్రాథమిక అసమతౌల్యాలు.

- స్వల్పకాలిక లేదా తాత్కాలిక కారణాల వల్ల ఎగుమతులు లేదా దిగుమతుల్లో వచ్చే ఆకస్మిక మార్పుల వల్ల తాత్కాలిక అసమతౌల్యం ఏర్పడుతుంది. పంటలు విఫలమవడం, క్షామాలు లేదా రుతుపవన సంబంధమైన మార్పుల వల్ల ఏర్పడవచ్చు.
- క్రమంగా సంభవించే వ్యాపార చక్రాలు ఆదాయ పెరుగుదలకు లేదా క్షీణతకు దారితీస్తాయి. దిగుమతులు పెరగడం లేదా ఎగుమతులు తగ్గడం వల్ల విదేశీ చెల్లింపుల్లో అసమతౌల్యం సంభవించి చక్రీయ అసమతౌల్యం ఏర్పడుతుంది.
- దీర్ఘకాలంలో లోటు లేదా మిగులు సంభవించినట్లయితే దీర్ఘకాలిక లేదా సెక్యులర్ అసమతౌల్యంగా వ్యవహరిస్తారు.

# ప్రభాత వెలుగు సక్సెస్

## మహిళోద్యమాలు

### బిట్ బ్యాంక్

Current



‘తెలంగాణ సమాజంలో అనేక సాంఘిక దురాచారాలు నెలకొని ఉన్నాయి. ఈ దురాచారాలే స్త్రీల ఆర్థిక, మానసిక పెరుగుదలకు అడ్డంకిగా తయారయ్యాయి. స్త్రీలు ఎక్కడ స్వతంత్రులు అవుతారోనని సమాజం వారికి చదువు కూడా దూరం చేసింది’ అని తెలంగాణ స్త్రీల పరిస్థితి గురించి 1935లో ఆంధ్ర మహిళా సభ అధ్యక్షురాలు జోగినేపల్లి రాధాబాయమ్మ ఆవేదన వ్యక్తం చేశారు.

- తెలంగాణలోని భూస్వాముల ఇళ్లల్లో ఉండే సాంఘిక దురాచారం ఆడపాప లేదా దాసి.
- ఆడపాప లేదా దాసి అంటే భూస్వాముల చెల్లెళ్లు, కూతుళ్లకు వివాహమై అత్తగారింటికి వెళ్లేటప్పుడు వారి ఇళ్లల్లో పనిచేయడానికి అవివాహిత బాలికలను తోడుగా పంపించేవారు. ఇలా తోడు వచ్చిన బాలికలను భూస్వాములు వెట్టిచాకిరి చేయించుకోవడమే కాకుండా, శారీరకంగా కూడా ఉపయోగించుకునేవారు. ఇలాంటి బాలికలను ఆడపాప లేదా దాసి అంటారు.
- తెలంగాణలోని కరీంనగర్, మెదక్, నిజామాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల్లో జోగినీ దురాచారం ఎక్కువగా ఉండేది.
- జోగిని అంటే దళిత కుటుంబాలకు చెందిన బాలికలను గ్రామ దేవతలకు అంకితం చేసేవారు. గ్రామంలోని ధనవంతులు, పూజారులు, ఇతర గ్రామోద్యోగులు వారిని శారీరకంగా ఉపయోగించుకునేవారు. ఇలాంటి బాలికలను జోగినీలు అంటారు.
- 1907లో బాలిక విద్య కోసం హైదరాబాద్‌‌లో వివేకవర్ధిని బాలిక పాఠశాలను స్థాపించారు.
- బాలికల కోసం భాగ్యరెడ్డివర్మ ఆది ఆంధ్ర బాలికల పాఠశాల స్థాపించారు.
- హైదరాబాద్‌‌లోని నారాయణగూడలో మాడపాటి హనుమంతరావు బాలికల పాఠశాల ఉంది.
- గ్రంథాలయాలను స్థాపించడం, సాంఘిక విషయాలను చర్చించడం, మూఢనమ్మకాలు, మూఢాచారాలకు వ్యతిరేకంగా కృషి చేయడానికి 1878లో యంగ్‌‌మెన్స్ ఇంప్రూవ్‌‌మెంట్ అసోసియేషన్‌‌ను అఘోరనాథ చటోపాధ్యాయ ఏర్పాటు చేశారు.
- స్త్రీ విద్య కోసం కృషి చేసిన ముస్లిం సంఘ సంస్కర్త ముల్లా అబ్దుల్ ఖయ్యూం.
- 1907లో సీతాభాయి భారత మహిళా సమాజాన్ని ఏర్పాటు చేశారు.
- 1905లో ఆంధ్ర సోదరి సమాజాన్ని నడింపల్లి సుందరమ్మ ఏర్పాటు చేశారు.
- 1922లో సికింద్రాబాద్‌‌లో యువతీ శరణాలయాన్ని యామినీ పూర్ణ తిలకం స్థాపించారు.
- 1930లో ఆంధ్ర మహిళా సభ ఏర్పడింది.
- 1930 నుంచి 1946 మధ్య ఆంధ్రమహాసభ 13 సమావేశాలు నిర్వహించగా 10 మహిళా సమావేశాలు జరిగాయి.
- ఆంధ్ర మహిళాసభ మొదటి సమావేశం జోగిపేటలో జరిగింది.
- జోగిపేటలో జరిగిన ఆంధ్ర మహిళా సభ మొదటి సమావేశంలో స్త్రీ విద్య, వివాహం, వితంతుల పరిస్థితి, వ్యభిచారం వంటి సమస్యలపై చర్చించారు.
- రెండో ఆంధ్ర మహిళాసభ సమావేశం నల్గొండ జిల్లా దేవరకొండలో జరిగింది. ఈ సభకు టి.వరలక్ష్మమ్మ అధ్యక్షత వహించారు.
- టి.వరలక్ష్మమ్మ ఒక బ్రాహ్మణ వితంతువు. అయినా ధైర్యంగా పునర్వివాహం చేసుకొని, వితంతు వివాహాలకు మార్గదర్శిగా నిలిచారు. పరదా పద్ధతిని నిరసించారు. కళావంతుల స్త్రీలు కూడా వివాహం చేసుకోవాలని హితవు చెప్పారు.
- 1934లో ఖమ్మంలో జరిగిన మూడో ఆంధ్ర మహిళా సభ సమావేశానికి యల్లాప్రగడ సీతాకుమారి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో స్త్రీల వివాహ వయసుపై చర్చలు జరిగాయి. 1935లో సిరిసిల్లలో జరిగిన నాలుగో ఆంధ్ర మహిళా సభ సమావేశానికి మాడపాటి హనుమంతరావు సతీమణి మాణిక్యమ్మ అధ్యక్షత వహించారు.
- సిరిసిల్లలో జరిగిన నాలుగో ఆంధ్ర మహిళా సభ సమావేశంలో బాల్య వివాహాలు, నిర్బంధ ప్రాథమిక విద్యపై తీర్మానం చేశారు.
- 1936లో ఆంధ్ర మహిళా సభ ఐదో సమావేశం షాద్ నగర్‌‌‌‌లో జరిగింది. ఈ సమావేశానికి బూర్గుల అనంతలక్ష్మి అధ్యక్షత వహించారు.

# సామాజిక మాధ్యమాలు.. వినియోగిస్తే లాభాలు

## తెలంగాణ అంశాలు

**3,35,27,925 ఓటర్లు**

- రాష్ట్రంలో 119 శాసనసభ నియోజకవర్గాల పరిధిలో మొత్తం ఓటర్ల సంఖ్య 3,35,27,925కి పెరిగింది.
- వీరిలో 1,68,67735 మంది మహిళలు, 1,66,41,489 మంది పురుషులు, 2,829 మంది ట్రాన్స్‌జెండర్లు, మరో 15,872 మంది సర్వీసు ఓటర్లు ఉన్నారు.
- పురుషులతో పోల్చితే మహిళా ఓటర్లు అధిక సంఖ్యలో ఉండటం గమనార్హం. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా తుది ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డి జనవరి 6న ప్రకటించారు.
- కొత్తగా 2,19,610 ఓటర్లను జాబితాలో చేర్చగా మరో 1,17,932 ఓటర్లను తొలగించారు.
- 2024, ఫిబ్రవరి 8న ప్రకటించిన తుది ఓటర్ల జాబితా ప్రకారం రాష్ట్రంలో మొత్తం 3,30,21,735 మంది ఓటర్లు ఉన్నారు.
- 2024తో పోల్చుకుంటే 2025లో ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగింది.
- రాష్ట్రంలో పురుషుల కంటే 2,26,246 మంది మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. 2024లో మహిళా ఓటర్ల సంఖ్య పురుషుల కంటే 1,55,444 అధికంగా ఉంది.

**హైదరాబాద్‌లో అత్యధికం**

- హైదరాబాద్‌లో అత్యధికంగా 46,24,192 మంది ఓటర్లు ఉండగా ములుగు జిల్లాలో అతి తక్కువగా 2,35,486 మంది ఉన్నారు.
- ఎస్ఎస్ఆర్-2025 సవరణల్లో భాగంగా హైదరాబాద్‌లో అత్యధికంగా 12,502 మంది, సంగారెడ్డిలో 9,219 మంది ఓటర్లను తొలగించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అతి తక్కువగా 831 మంది ఓటర్లను తొలగించారు.
- నియోజకవర్గాల వారీగా శేరిలింగంపల్లిలో అత్యధికంగా 7,65,982 మంది ఓటర్లున్నారు. కుత్బుల్లాపూర్ (7,34,155) రెండో స్థానంలో ఉంది.




- అతి తక్కువగా భద్రాచలంలో 1,54,134 మంది, అశ్వారావుపేట, వైరా, బాన్సువాడ, బెల్లంపల్లి, చెన్నూరు నియోజకవర్గాల్లో ఓటర్లు రెండు లక్షల లోపే ఉన్నారు.

**నేర గణాంకాల వార్షిక నివేదిక**

- 2024 తెలంగాణ నేర గణాంకాల వార్షిక నివేదికను డీజీపీ జితేందర్ గత డిసెంబర్ 29న హైదరాబాద్‌లో విడుదల చేశారు.
- ఈ నివేదిక ప్రకారం 2023తో పోల్చితే గుర్తించదగిన నేరాల్లో ఈసారి ఏకంగా 22.5 శాతం పెరుగుదల నమోదైంది.
- 2023, జనవరి నుంచి 2024, నవంబర్ వరకు ఈ తరహా నేరాలు 1,38,312 నమోదైతే.. ఈసారి ఇదే కాలానికి 1,69,477 నమోదయ్యాయి.
- మొత్తంగా అన్ని నేరాలు కలిపి 2024, నవంబర్ నాటికి 2,34,158 కేసులు నమోదు కాగా గతేడాది (2023) ఇదే కాలానికి వీటి సంఖ్య 2,13,121. 2023 ఏడాది కంటే ఇది 9.87 శాతం అధికం.
- 2023లో నమోదైన 57,561 కేసులతో పాటు ఈసారి నమోదైన 1,69,477 కేసుల్లో 1,55,639 (68.55 శాతం) కేసుల దర్యాప్తు ముగించారు.
- 2023లో 39,371 కేసుల్లో (36.85 శాతం) శిక్షలు ఖరారు కాగా 2024లో 28,477 కేసుల్లో (35.63 శాతం) శిక్షలు ఖరారయ్యాయి.
- తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో ద్వారా 2024 ఏడాదికి 1924 మాదకద్రవ్యాల కేసులు నమోదు చేసి 4,682 మంది నిందితులను అరెస్టు చేశారు.
- రూ.142.95 కోట్ల విలువైన మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు.
- 2023లో మహిళలపై నేరాలు 19,013 నమోదు కాగా 2024లో 19,922 నమోదయ్యాయి. వీటిలో సగం వరకు వరకట్న వేధింపులవే.
- మైనర్ల అదృశ్య కేసుల్లో 82 శాతం మందిని తిరిగి గుర్తించారు.
- 2023లో 17,571గా నమోదైన సైబర్ నేరాలు ఈసారి 43.33 శాతం పెరిగి 25,184 నమోదయ్యాయి.
- డిజిటల్ ఎఫ్ఐఆర్‌లలో ప్రథమ స్థానం: నూతన చట్టాలు అమల్లోకి వచ్చిన అనంతరం 2024, జూలై 1 నుంచి నవంబర్ చివరి నాటికి 85,190 కేసులు, 1,313 జీరో ఎఫ్ఐఆర్‌లను నమోదు చేశారు.
- డిజిటల్ సంతకాలతో ఎఫ్ఐఆర్‌లు జారీ చేయడంలో తెలంగాణ దేశంలో మొదటి స్థానంలో నిలిచింది.

**చర్లపల్లి రైల్వే టెర్మినల్**

- హైదరాబాద్ నగర శివారు చర్లపల్లిలో కొత్తగా నిర్మించిన రైల్వే టెర్మినల్‌ను జనవరి 6న ప్రధాని మోదీ ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించి జాతికి అంకితం చేశారు.
- సాంకేతికత, అత్యాధునిక సౌకర్యాలతో రూ.413 కోట్లతో దీన్ని నిర్మించారు. ప్రయాణికుల రాకపోకలకు అనుగుణంగా ఆధునిక హంగులతో చర్లపల్లి రెండో ప్రవేశ ద్వారం, నూతన రైల్వే టెర్మినల్‌ను అభివృద్ధి చేశారు.
- స్టేషన్‌లో ఆరు టికెట్ బుకింగ్ కౌంటర్లను ఏర్పాటు చేశారు.

**జాతీయ పసుపు బోర్డు**

- కేంద్రం నిజామాబాద్‌లో ఏర్పాటు చేసిన జాతీయ పసుపు కేంద్ర బోర్డును కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, నిజామాబాద్ ఎంపీ అర్వింద్‌తో కలిసి కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ జనవరి 14న ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు.
- నాణ్యమైన పంట పండేలా రైతులను ప్రోత్సహించడంతో పాటు ప్రపంచ మార్కెట్‌లో భారత్‌కు ఉన్న అగ్రస్థానాన్ని నిలబెట్టేలా జాతీయ పసుపు బోర్డు చేయూత అందిస్తుంది.
- ఇందులో కేంద్ర ఆయుష్, ఫార్మాస్యూటికల్స్, వ్యవసాయ, వాణిజ్య శాఖలకు చెందిన వారిని సభ్యులుగా నియమించనున్నారు.

**తొలి చైర్మన్‌గా గంగారెడ్డి**

- నిజామాబాద్‌లో ఏర్పాటైన జాతీయ పసుపు బోర్డు తొలి చైర్మన్‌గా పల్లె గంగారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈయన మూడేళ్ల పాటు పదవిలో కొనసాగుతారు.
- ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామానికి చెందిన గంగారెడ్డిని నియమిస్తూ కేంద్ర వాణిజ్య శాఖ జనవరి 13న ఉత్తర్వులు జారీ చేసింది.

**3.24 లక్షల హెక్టార్లలో సాగు**

- ప్రపంచంలో అత్యధికంగా పసుపు భారత్‌లో సాగవుతుంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా 3.24 లక్షల హెక్టార్లలో సాగు చేయగా 11.61 లక్షల టన్నుల దిగుబడి వచ్చింది.
- ప్రపంచ వ్యాప్తంగా సాగయ్యే పంటలో ఇది 75 శాతం. దేశంలో అత్యధికంగా మహారాష్ట్రలో 2.78 లక్షల టన్నులు, ఆ తర్వాత తెలంగాణలో 2.32 లక్షల టన్నులు సాగైంది.
- 2022-23లో 207.45 మిలియన్ డాలర్ల విలువైన 1.53 లక్షల టన్నుల పసుపు, పసుపు ఆధారిత ఉత్పత్తులు భారత్ నుంచి ఎగుమతి అయ్యాయి.
- ప్రపంచ మార్కెట్‌లో భారత్ వాటా సమారు 62 శాతంగా ఉంది.

**సామాజిక మాధ్యమాల వినియోగంలో రెండో ర్యాంకు**

- ఓటర్లకు అవగాహన కల్పించడంలో సామాజిక మాధ్యమాలను సమర్థంగా ఉపయోగించుకున్నందుకు తెలంగాణకు రెండో ర్యాంకు దక్కింది.
- దేశంలో జార్ఖండ్ మొదటి ర్యాంకు సాధించింది. దీనికి సంబంధించి గణాంకాలను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది.
- తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ అధికారికి సామాజిక మాధ్యమాల్లో మూడు లక్షల మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారని వెల్లడించింది.

**స్థానికత విధి విధానాల రూపకల్పనపై కమిటీ**

- రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం (2025-26) ఇంజినీరింగ్ ఇతర ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రవేశానికి లోకల్, నాన్ లోకల్‌ను నిర్ధారించేందుకు విధివిధానాల రూపకల్పనపై అధ్యయనం చేసేందుకు నలుగురు అధికారులతో ప్రభుత్వం కమిటీని నియమించింది.
- కమిటీ చైర్మన్‌గా ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య బాల కృష్ణారెడ్డిని నియమించారు.

### చేనేత అభయహస్తం



- తెలంగాణలోని చేనేత, జౌళి కార్మికులకు రూ.168 కోట్లతో చేనేత అభయ హస్తం పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.
- ఇందులో భాగంగా నేతన్న పొదుపు నిధికి రూ.115 కోట్లు, నేతన్న భద్రతకు రూ.9 కోట్లు, నేతన్న భరోసాకు రూ.44 కోట్లు కేటాయించారు.
- నేతన్న పొదుపు నిధి: సొసైటీల పరిధిలోని చేనేత కార్మికులు తమ వేతనంలో ప్రతినెలా 8 శాతం పొదుపు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం దానికి రెట్టింపు వాటా (16 శాతం)ను జమ చేస్తుంది. దీంతో 38,000 మంది లబ్ధి పొందుతారు.
- మరమగ్గాల కార్మికులు నెలవారీ వేతనంలో 8 శాతం పొదుపు చేస్తే ప్రభుత్వం 8 శాతం వాటా జమ చేస్తుంది. దీని ద్వారా 15,000 మంది లబ్ధి పొందే అవకాశం ఉంది.
- నేతన్న భద్రత: చేనేత, మరమగ్గాలు, అనుబంధ వృత్తుల కార్మికులందరికీ ఉచిత జీవిత బీమా పథకం కింద నమోదు చేసుకున్న కార్మికులు ఏ కారణంతోనైనా మరణిస్తే వారి వారసుల (నామినీ)కు రూ.5 లక్షలు చెల్లిస్తారు.
- నేతన్న భరోసా: రాష్ట్ర ప్రభుత్వం ముద్రించి ఇచ్చే మార్క్ లేబుళ్లను ఉపయోగించి చేనేత కార్మికులు తయారు చేసే వస్త్ర ఉత్పత్తులకు వేతన మద్దతును అందిస్తారు.
- ఉత్పత్తి చేసిన వస్త్రాల పరిమాణానికి అనుగుణంగా ఒక సంవత్సరానికి ఒక్కో చేనేత కార్మికుడికి రూ.18,000 వరకు అనుబంధ కార్మికుడికి రూ.6,000 వరకు మంజూరు చేస్తారు.

### పర్యాటకంగా ములుగు జిల్లా



- రాష్ట్రంలో పర్యాటకం పెరుగుతుంది. 2023లో రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలను సందర్శించిన దేశీయ పర్యాటకుల సంఖ్య 5.84 కోట్లు కాగా 2024, జనవరి నుంచి ఆగస్టు నాటికి ఆ సంఖ్య 6.51 కోట్లకు చేరింది.
- పర్యాటక శాఖ తాజా గణాంకాల ప్రకారం దేశీయ పర్యాటకులను ఆకర్షించడంలో 2024 ఏడాది ములుగు జిల్లా అగ్రస్థానంలో కొనసాగుతుంది. రెండేళ్లకోసారి జరిగే మేడారం జాతర ఇందుకు ప్రధాన కారణం.
- పర్యాటకులను తాకిడిలో రాజన్న సిరిసిల్ల జిల్లా రెండో స్థానంలో ఉంది.
- 2023తో పోలిస్తే 2024లో మేడారం జాతర జరిగిన ములుగు జిల్లాలో 1.40 కోట్ల మంది, సిరిసిల్లలో 91 లక్షల మందికి పైగా యాత్రికులు పెరగడం విశేషం.
- 2023తో పోలిస్తే 2022లో రాష్ట్రంలో పర్యటించిన దేశీయ యాత్రికులు ఎక్కువగా ఉండటానికి కూడా ఈ జాతరే కారణం.
- రాష్ట్రానికి వస్తున్న విదేశీ పర్యాటకుల్లో 99.77 శాతం మంది హైదరాబాద్+3 (మేడ్చల్, రంగారెడ్డి, వికారాబాద్) జిల్లాలకే వెళ్తున్నారు.
- 2024లో మొదటి 8 నెలల్లో రాష్ట్రానికి 1,08,545 మంది విదేశీ పర్యాటకులు రాగా ఇందులో హైదరాబాద్ సహా నాలుగు జిల్లాలనే 1,08,292 మంది సందర్శించారు.
- 2023, జనవరి నుంచి 2024, ఆగస్టు వరకు రాష్ట్రంలో వివిధ ప్రదేశాలను సందర్శించిన వారి సంఖ్య 3.74 కోట్లు కాగా 2024 అదే కాలానికి ఈ సంఖ్య 6.51 కోట్లకు చేరింది.

### 'యాంత్రీకరణ' పునరుద్ధరణ



- తెలంగాణలో నిలిచిపోయిన వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.
- యాసంగి సీజన్ నుంచి దీన్ని తిరిగి ప్రారంభించేందుకు వ్యవసాయ శాఖ సన్నాహాలు చేస్తుంది. త్వరలో రైతులకు అవసరమైన రాయితీ పరికరాలు, యంత్రాలనే ఈ పథకం కింద అందించాలని ప్రణాళిక రూపొందిస్తుంది.
- కేంద్రం 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.26 కోట్లను కేటాయించగా రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్లను జమ చేసింది.
- మొత్తం రూ.46 కోట్లతో యాంత్రీకరణ పథకాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఆదేశాలు జారీ చేసింది.

– షైన్ ఇండియా సౌజన్యంతో...

## విద్య, ఉద్యోగ సమాచారం

### సీఎస్ఐఆర్-సీడీఆర్ఐలో...

సీఎస్ఐఆర్-సెంట్రల్ డ్రగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సీడీఆర్ఐ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 11
- పోస్టులు: జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్, జూనియర్ స్టెనోగ్రాఫర్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మార్చి 10
- వెబ్‌సైట్: https://www.cdri.res.in

### ఈఎంఈ సెంటర్‌లో...

సికింద్రాబాద్‌లోని ఆర్మీ బాయ్స్ స్పోర్ట్స్ కాయ్ (ఈఎంఈ సెంటర్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 3
- పోస్టులు: ఆఫీస్ క్లర్క్, కుక్, సఫాయివాలా
- అర్హతలు: డిగ్రీ, పదోతరగతి ఉత్తీర్ణత.
- దరఖాస్తు: ఈ-మెయిల్ ద్వారా
- చివరితేదీ: ఫిబ్రవరి 20
- వెబ్‌సైట్: bsc1emecentre@gmail.com

### సీఎఫ్‌టీఆర్ఐలో...

సీఎస్ఐఆర్- సెంట్రల్ ఫుడ్ టెక్నాలజీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సీఎఫ్‌టీఆర్ఐ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 35
- పోస్టులు: సైంటిస్ట్
- అర్హతలు, ఎంపిక, చివరితేదీ తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- వెబ్‌సైట్: https://cftri.res.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్-1 : ఉద్యమ చరిత్ర, పాలిటీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# ఏ వర్షపాతాన్ని 'రుతుపవన ఆరంభపు జల్లులు' అని పిలుస్తారు?

## భారత శీతోష్ణస్థితి శాస్త్రం

1. కింది వాటిలో వాతావరణ పొరలను జతపరచండి.

| | |
|---|---|
| 1. ట్రోపోపాస్ | ఎ. మీసో, ఐనో ఆవరణం మధ్య |
| 2. స్ట్రాటోపాస్ | బి. స్ట్రాటో, మీసో ఆవరణం మధ్య |
| 3. మీసో పాస్ | సి. ఐనో, ఎక్సో ఆవరణం మధ్య |
| 4. ఐనోపాస్ | డి. ట్రోపో, స్ట్రాటో ఆవరణం మధ్య |

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-బి, 3-ఎ, 4-సి
3. 1-డి, 2-ఎ, 3-బి, 4-సి
4. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ

2. జెట్ విమానాల విమానయానానికి అనుకూలంగా ఉండే పొర ఏది?
1. ట్రోపో ఆవరణం 2. మీసో ఆవరణం
3. ఐనో ఆవరణం 4. స్ట్రాటో ఆవరణం

3. ఏ ఆవరణంలో పదార్థం ప్లాస్మా స్థితిలో ఉంటుంది?
1. ఎక్సో ఆవరణం 2. మీసో ఆవరణం
3. స్ట్రాటో ఆవరణం
4. ట్రోపో ఆవరణం

4. కింది వాటిని సరైన క్రమంలో జతపర్చండి?

| | |
|---|---|
| 1. ఉల్కా పాతాలు సంభవించే పొర | ఎ. స్ట్రాటో ఆవరణం |
| 2. సమాచార వ్యవస్థ పొర | బి. మీసో ఆవరణం |
| 3. నాక్టిల్యుసెంట్ మేఘాలు | సి. థర్మో ఆవరణం |
| 4. సిర్రస్ మేఘాలు | డి. ఎక్సో ఆవరణం |

1. 1-డి, 2-బి, 3-ఎ, 4-సి 2. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ 4. 1-బి, 2-ఎ, 3-సి, 4-డి

5. జెట్ స్ట్రీమ్ వల్ల గందరగోళ పరిస్థితులు ఏ ఆవరణలో ఏర్పడుతుంది?
1. ఎక్సో ఆవరణం 2. ట్రోపో ఆవరణం
3. థర్మో ఆవరణం 4. స్ట్రాటో ఆవరణం

6. కింది వాటిని జతపర్చండి?

| | |
|---|---|
| 1. ఉష్ణ వహనం | ఎ. సముద్ర, భూ పవనాలు ఏర్పడటం |
| 2. ఉష్ణ సంవహనం | బి. సూర్యుని నుంచి ఉష్టం భూమిని చేరడం |
| 3. ఉష్ణ వికిరణం | సి. భూమి కింద పొరలు వేడెక్కడం |

1. 1-సి, 2-ఎ, 3-బి 2. 1-ఎ, 2-బి, 3-సి
3. 1-బి, 2-ఎ, 3-సి 4. 1-సి, 2-బి, 3-ఎ

7. భూమిపై అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే ప్రాంతం?
1. వెర్కోయానొస్కి 2. ఓమికాన్
3. జొవో స్టోక్ 4. అల్ ఆజీజియా

8. కింది వాటిని జతపరచండి.

| | |
|---|---|
| 1. నక్షత్రాల్లో ఉష్ణోగ్రత కొలిచే పరికరం | ఎ. పైరోమీటర్ |
| 2. అతి శీతల ప్రాంతాల గురించి అధ్యయనం | బి. క్రయోజెనిక్స్ |
| 3. అత్యధిక ఉష్ణోగ్రతలు కనుగొనే పరికరం | సి. ఆప్టికల్ పైరోమీటర్ |
| 4. అత్యల్ప ఉష్ణోగ్రతలు కనుగొనే పరికరం | డి. నిక్రయోమీటర్ |

9. కింది వాటిలో సరికాని వ్యాఖ్యను గుర్తించండి?
1. భారమితిలో పాదరస మట్టం అకస్మాత్తుగా తగ్గడం- తుఫాను
2. భారమితిలో పాదరస మట్టం నెమ్మదిగా తగ్గడం- వర్షం
3. వాయువు పీడనం కొలిచే పరికరం- మానో మీటరు
4. పీడనాన్ని కొలిచే ఆధునిక ప్రమాణం- మిల్లీ మీటర్

10. కింది వాటిని సరైన క్రమంలో అమర్చండి?

| | |
|---|---|
| 1. ఆస్ట్రేలియా | ఎ. గోబి ఎడారి |
| 2. దక్షిణ అమెరికా | బి. పెటగోనియా ఎడారి |
| 3. అర్జెంటీనా | సి. అటకామా ఎడారి |
| 4. చైనా | డి. గ్రేట్ ఆస్ట్రేలియా ఎడారి |

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-ఎ, 2-డి, 3-సి, 4-బి
3. 1-సి, 2-బి, 3-ఎ, 4-డి
4. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ

11. కింది వాటిని సరైన క్రమంలో అమర్చండి?

| | |
|---|---|
| 1. నార్వెస్టర్లు | ఎ. న్యూజిలాండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రం |
| 2. హర్మట్టన్ | బి. ఆఫ్రికా పశ్చిమతీరం |
| 3. బెర్గ | సి. దక్షిణాఫ్రికాలో డ్రాకెన్స్ బర్గ్ పర్వతం వెంబడి |
| 4. బ్యూరాన్ | డి. అర్జెంటీనా |

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-బి, 3-సి, 4-ఎ
3. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
4. 1-బి, 2-సి, 3-డి, 4-ఎ

12. కింది వాటిని సరైన క్రమంలో అమర్చండి?

| | |
|---|---|
| 1. స్పెయిన్ | ఎ. చీలీ ఉష్ణపవనాలు |
| 2. ఇటలీ | బి. బ్రిక్ ఫీల్డర్స్ ఉష్ణపవనాలు |
| 3. ఆస్ట్రేలియా | సి. సిరాకో ఉష్ణపవనాలు |
| 4. ట్యునీషియా | డి. లెవి చె ఉష్ణపవనాలు |

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-బి, 3-సి, 4-ఎ
3. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
4. 1-బి, 2-సి, 3-డి, 4-ఎ

13. 'ఆర్ద్రత'ను కొలిచే పరికరం పేరు?
1. హైడ్రోమీటర్ 2. హైగ్రోమీటర్
3. భారమితి 4. బారోమీటర్

14. కింది వాటిని సరైన క్రమంలో అమర్చండి?

| | |
|---|---|
| 1. అధిక వర్షపాతం లభించే మేఘాలు | ఎ. క్యుములోనింబస్ |
| 2. తక్కువ ఎత్తులో ఏర్పడే మేఘాలు | బి. నింబోస్ట్రాటస్ |
| 3. కాలిఫ్లవర్/ గుమ్మడి ఆకారంలో మేఘాలు | సి. స్ట్రాటస్ |
| 4. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాన్నిచ్చే మేఘాలు | డి. క్యుములస్ |

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి 2. 1-డి, 2-బి, 3-సి, 4-ఎ
3. 1-బి, 2-సి, 3-డి, 4-ఎ 4.1-ఎ, 2-సి, 3-బి, 4-డి

15. మేఘాలు ఎంత ఎత్తులో ఉన్నాయో తెలుసుకోవడానికి ఉపయోగించేది?
1. సిలోమీటర్ 2. హైగ్రోమీటర్ 3. ఎనిమోమీటర్ 4. హైడ్రో మీటర్

16. కింది వాటిని సరైన క్రమంలో అమర్చండి?

| | |
|---|---|
| 1. అంధీలు | ఎ. కర్ణాటక |
| 2. నార్వెస్టర్స్ | బి. కేరళా |
| 3. మ్యాంగోషవర్స్ | సి. అసోం |
| 4. చెర్రీబ్లాసమ్స్ | డి. ఉత్తరప్రదేశ్ |

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2.1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3.1-డి, 2-బి, 3-ఎ, 4-సి
4.1-సి, 2-బి, 3-ఎ, 4-డి

17. 'రుతుపవన ఆరంభపు జల్లులు' అని ఏ వర్షపాతాన్ని పిలుస్తారు?
1. పర్వతీయ వర్షపాతం 2. చక్రవాత వర్షపాతం
3. సంవహన వర్షపాతం 4. 1, 2



18. కింది వాటిని సరైన క్రమంలో అమర్చండి?

| | |
|---|---|
| 1. ఉత్తర పసిఫిక్ తీరం | ఎ. విల్లీ విల్లీలు |
| 2. మెక్సికో సింధుశాఖ | బి. సైక్లోన్స్ |
| 3. అరేబియా, బంగాళఖాతం | సి. హరికేన్స్ |
| 4. దక్షిణ ఆస్ట్రేలియా | డి. టైఫూన్స్ |

1. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
2. 1-ఎ, 2-డి, 3-సి, 4-బి
3. 1-బి, 2-డి, 3-సి, 4-ఎ
4. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి

19. వాతావరణంలో అధికంగా ఉండే వాయువుల వరుస క్రమం సరైనది ఏది?
1. నైట్రోజన్, కార్బన్ డై ఆక్సైడ్, ఆక్సిజన్, ఆర్గాన్, నియాన్
2. నైట్రోజన్, ఆక్సిజన్, ఆర్గాన్, కార్బన్ డై ఆక్సైడ్, నియాన్
3. ఆక్సిజన్, నైట్రోజన్, నియాన్, ఆర్గాన్, కార్బన్ డై ఆక్సైడ్
4. ఏదీకాదు

20. దేశంలో రుతుపవనాలు ఎక్కువగా ప్రభావితమయ్యేది?
1. అయన రేఖా తుఫానులు
2. పశ్చిమ అలజడులు
3. వాయు తుఫానులు
4. నిమ్నోన్నత ప్రాధాన్యం

21. ప్రతిపాదన (ఎ):- వేసవికాలంలో అంతర అయన రేఖ అభిసరణ మండలం భూమధ్య రేఖకు ఉత్తరంగా ఉంటుంది
కారణం (ఆర్) : అంతర అయన రేఖ అభిసరణ మండలం ఉత్తరం దిక్కుగా భారతదేశం వైపు వెళ్లడం రుతుపనాలేర్పడేందుకు దారితీస్తాయి
ఎ. ఎ, ఆర్ సరైనవి , ఎ కు ఆర్ సరైన వివరణ
బి. ఎ, ఆర్ సరైనవి, ఎ కు ఆర్ సరైన వివరణ కాదు
సి. ఎ సరైనది, ఆర్ సరైనది కాదు
డి. ఎ సరైనది కాదు, ఆర్ సరైనది

22. ప్రతిపాదన (ఎ) : దక్షిణ చైనాలో జనించే ఉష్ణమండల చక్రవాతాలను టైఫూనులు అంటారు
కారణం (ఆర్) : ఉష్ణమండల చక్రవాతాల సమపీడన రేఖలు వర్తులాకారంలో ఉంటాయి
ఎ. ఎ, ఆర్ సరైనవి , ఎ కు ఆర్ సరైన వివరణ
బి. ఎ, ఆర్ సరైనవి, ఎ కు ఆర్ సరైన వివరణ కాదు
సి. ఎ సరైనది, ఆర్ సరైనది కాదు
డి. ఎ సరైనది కాదు, ఆర్ సరైనది

23. ప్రతిపాదన (ఎ): ఎల్-నినో దృగ్విషయం పెరూవియన్ సముద్ర ప్రవాహంతో సంబంధించినది
కారణం(ఆర్) : పెరూవియన్ సముద్ర ప్రవాహం ఒక శీతల ప్రవాహం
ఎ. ఎ, ఆర్ నిజం, ఆర్, ఎ కు సరైన వివరణ కాదు
బి. ఎ నిజం, ఆర్ తప్పు
సి. ఎ తప్పు, ఆర్ నిజం
డి. ఎ, ఆర్ నిజం, ఆర్, ఎ కు సరైన వివరణ

24. కింది వాటిలో సరైన వివరణ ఏది ?
1. రుతుపవనాల్లోకి వాయు వ్యవస్థ ఇందులో గాలులు దిశ రుతు ప్రకారం మారుతుంది
బి. వేసవి కాలంలో రుతుపవనాలు సముద్రం నుంచి భూమి పైకి వీస్తాయి. అవి తేమను కలిగి ఉండి వర్షపాతాన్నిస్తాయి
సి. శీతాకాలంలో రుతుపవనాలు నైరుతి దిశలో భూమి నుంచి సముద్రం వైపునకు వీస్తాయి
1. ఎ, సి 2. బిసి
3. ఎ, బి 4. ఎ, బి, సి

25. కింది వాటిలో సరైన వివరణ ఏది ?
ఎ. శీతాకాలంలో పశ్చిమ ఆటంకాల వల్ల ఉత్తర భారతదేశానికి వర్షపాతం చేకూరుతుంది
బి. ఈశాన్య రుతుపవనాలు తమిళనాడుకు వర్షపాతాన్నిస్తాయి
సి. భారతదేశానికి ఈశాన్య రుతుపవనాల వల్ల అధిక వర్షపాతం లభిస్తుంది
1. ఎ, బి 2. బి, సి
3. ఎ, సి 4. ఎ, బి ,సి

26. ప్రతిపాదన (ఎ) :- ముంబయి దగ్గర ఉన్న పుణె ముంబయి కంటే తక్కువ వర్షపాతాన్ని పొందుతుంది
కారణం (ఆర్) :- పుణె పశ్చిమ కనుమలకు పవన పరాన్ముఖం వైపు ఉంది. అలాగే ముంబయ్ పశ్చిమ కనుమలను పడవ పవన అభిముఖంగా ఉంది
- సరైన జవాబును ఎంపిక చేయండి.
ఎ. ఎ, ఆర్ సరైనవి , ఎ కు ఆర్ సరైన వివరణ
బి. ఎ, ఆర్ సరైనవి, ఎ కు ఆర్ సరైన వివరణ కాదు
సి. ఎ సరైనది, ఆర్ సరైనది కాదు
డి. ఎ సరైనది కాదు, ఆర్ సరైనది

27. సిమ్లా, అమృతసర్ ఒక అక్షాంశంలో ఉన్నప్పటికీ సిమ్లా చల్లగా ఉండటానికి కారణం ఏది?
1. సిమ్లా ఉత్తరంలో కలదు
2. సిమ్లా అధిక ఎత్తులో కలదు
3. సిమ్లా భూమధ్య రేఖకు దూరంగా ఉన్నది 4. ఏదీకాదు

28. పశ్చిమ కల్లోలాలు పంటలను ఏ విధంగా ప్రభావితం చేస్తాయి?
1. కోత పంటలను నాశనం చేస్తాయి
2. మట్టితో కప్పివేస్తాయి
4. పంటలకు తోడ్పడుతాయి
5. ఏదీ కాదు

29. లైలా, నీలం, హెలెన్, లెహర్ అనే పేర్లు కింది వాటిలో వేటికి సంబంధించినవి?
1. భారతదేశాన్ని ప్రభావితం చేసిన తుఫానులు
2. ఎయిర్ ఇండియా రైల్వేలు
3. భారతీయ రైల్వేలు
4. భారత నౌకాదళ జలాంతర్గాములు

30. కొరియాలిస్ ఫలితం అంటే?
1. ఉత్తరార్ధగోళంలో వీచే పవనాలు కుడివైపునకు, దక్షిణార్ధగోళంలో వీచే పవనాలు ఎడమవైపునకు నెట్టబడతాయి
2. ఉత్తర గోళంలో వీచే పనవాలు ఎడమ వైనుకు, దక్షిణార్ధ గోళంలో వీచే పవనాలు కుడివైపుకు నెట్టపడతాయి
3. పై రెండు 4. ఏదీకాదు

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1.2 | 2.4 | 3.1 | 4.3 | 5.2 |
| 6.1 | 7.4 | 8.4 | 9.4 | 10.4 |
| 11.1 | 12.3 | 13.2 | 14.3 | 15.1 |
| 16.2 | 17.3 | 18.1 | 19.2 | 20.4 |
| 21.2 | 22.2 | 23.1 | 24.3 | 25.1 |
| 26.1 | 27.2 | 28.3 | 29.1 | 30.1 |

శ్రీనివాస్
ఫ్యాకల్టీ, ఏకేఆర్ స్టడీ సర్కిల్
వికారాబాద్

ఇంటర్మీడియట్-2025
మోడల్ పేపర్లు
నిపుణుల సమాధానాలతో..

### ప్రిపరేషన్ టెక్నిక్

పరీక్షకు చదివేటప్పుడు ముఖ్యాంశాలు రాసుకోవడానికి ప్రతిసబ్జెక్టుకి వేర్వేరు నోట్ పుస్తకాలు పెట్టుకోవాలి. అధ్యాయాల వారీగా పాయింట్లు అందులోనే రాసుకోవాలి. దానివల్ల సబ్జెక్టు రివిజన్ చేయడం, గణితంలాంటి సబ్జెక్టుకి సంబంధించిన సూత్రాలు, సంక్షిప్త పద్ధతులు గుర్తు చేసుకోవడం తేలికవుతుంది.

### కరెంట్ అఫైర్స్

■ ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు కడ్డీ (300.12 కిలోల బరువు)ని ఆవిష్కరించి ఇటీవల ఏ దేశం గిన్నిస్ రికార్డు సృష్టించింది? (ఈ బంగారు కడ్డీ విలువ 25 మిలియన్ డాలర్లు. జపాన్ గత రికార్డు (250 కిలోల బంగారు కడ్డీ)ని ఈ దేశం తాజాగా అధిగమించింది.



జ: యూఏఈ

■ 2024కి 'రైజింగ్ స్టార్ ఉమెన్ లీడర్స్ ఆఫ్ బ్యాంకింగ్' లో చోటు పొందిన అమెరికాలోని

#### మాదిరి ప్రశ్నలు

ప్రవాసాంధ్ర మహిళ ఎవరు? (ప్రముఖ మహిళా గ్రూప్ 'ఉమెన్ వుయ్ అడ్మైర్' ఈమెను ఎంపిక చేసింది. బ్యాంకింగ్ రంగానికి, ముఖ్యంగా డేటా మేనేజ్‌మెంట్‌లో ఈమె చేసిన విశేషకృషికి ఈ గుర్తింపు లభించింది. ఈమె ప్రస్తుతం న్యూయార్క్‌లోని ఐసీబీసీ (ఇండస్ట్రియల్ అండ్ కమర్షియల్ బ్యాంక్ ఆఫ్ చైనా) కేంద్ర కార్యాలయంలో డేటా మేనేజ్‌మెంట్ ఆఫీస్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. ) జ: భారతి కొల్లి

■ అమెరికాకు చెందిన ప్రముఖ డిక్షనరీ మెర్రియమ్ - వెబ్‌స్టర్ 'వర్డ్ ఆఫ్ ది ఇయర్-2024'గా ఏ పదాన్ని ఎంపిక చేసింది?
జ: పోలరైజేషన్ (2024లో టాప్ ఐదు పదాలుగా పోలరైజేషన్, డెమ్యూర్, ఫోర్ట్‌నైట్, టోటాలిటీ, రిసోనేట్‌లు వరుసగా నిలిచాయి.)

మరింత సమాచారం

■ రష్యాలో నిర్మితమైన ఏ గైడెడ్ క్షిపణి యుద్ధనౌకను రష్యాలోని కాలిన్ గ్రాడ్‌లో భారత నావికా దళంలోకి ప్రవేశపెట్టారు? జ: ఐఎన్ఎస్ తుషిల్

# సంకేతాల సాధన సులువే!

ఒక అక్షరాన్ని నిర్దిష్ట నియమాలతో మరో అక్షరం లేదా సంఖ్య లేదా చిహ్నంతో భర్తీ చేయడాన్ని కోడింగ్ అంటారు. ఆ విధంగా సంకేత భాషలో రాసిన అక్షరాల వాస్తవ అర్థాన్ని తెలుసుకోవడమే డీ-కోడింగ్. అందరూ వినియోగించే పాస్‌వర్డ్‌ల సృష్టి, కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌ల్లో ఈ కోడింగ్‌ను ఉపయోగిస్తుంటారు. రీజనింగ్‌లో భాగంగా దాదాపు అన్ని పోటీ పరీక్షల్లో ఈ అధ్యాయం నుంచి ప్రశ్నలు అడుగుతున్నారు. దీనిపై అభ్యర్థులు పట్టు సాధించాలంటే అక్షరాల క్రమాన్ని, వాటి మధ్య తేడాలను తెలుసుకోవాలి. సంఖ్యలను వేగంగా కూడటం, తీసివేయడం, గుణించడం, భాగించడాన్ని ప్రాక్టీస్ చేస్తే సంకేతాలను సులభంగా గ్రహించవచ్చు.

జనరల్ స్టడీస్ - రీజనింగ్

## కోడింగ్ - డీకోడింగ్

పోటీపరీక్షల్లో 'కోడింగ్-డీ కోడింగ్' అనే అంశం నుంచి ప్రశ్నలు విరివిగా వస్తుంటాయి. వీటిని సాధించడానికి ఆంగ్ల అక్షరమాల క్రమంపై అవగాహన ఉండాలి. ఈ అక్షరమాల క్రమం ఎడమ నుంచి కుడికి; కుడి నుంచి ఎడమకు ప్రతిబింబ అక్షరాలపై పట్టు సాధించాలి.

### ఆంగ్ల అక్షరమాల క్రమం

| A | B | C | D | E | F | G | H | I | J | K | L | M |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 |
| Z | Y | X | W | V | U | T | S | R | Q | P | O | N |
| 26 | 25 | 24 | 23 | 22 | 21 | 20 | 19 | 18 | 17 | 16 | 15 | 14 |

ప్రతిబింబ అక్షరాలు

$A \leftrightarrow Z$ $F \leftrightarrow U$ $K \leftrightarrow P$
$B \leftrightarrow Y$ $G \leftrightarrow T$ $L \leftrightarrow O$
$C \leftrightarrow X$ $H \leftrightarrow S$ $M \leftrightarrow N$
$D \leftrightarrow W$ $I \leftrightarrow R$
$E \leftrightarrow V$ $J \leftrightarrow Q$

గమనిక:

★ మొత్తం ఆంగ్లఅక్షరాలు= 26 (1 సెట్)

2 సెట్లు = 52 అక్షరాలు

3 సెట్లు = 78 అక్షరాలు

★ ఒకే అక్షరం యొక్క స్థానాల మొత్తం ఎడమ నుంచి కుడికి; కుడి నుంచి ఎడమకు = 27

★ H స్థానం కుడివైపు నుంచి = 27 − 8 = 19

★ P స్థానం కుడివైపు నుంచి = 27 − 16 = 11

★ H స్థానం ఎడమవైపు నుంచి = 8

★ H స్థానం కుడివైపు నుంచి = 19

∴ 8 + 19 = 27

★ ఆంగ్ల అక్షరమాలలో 38వ అక్షరం ఏది?

= 38 − 1 సెట్

38 − 26 = 12 = L

★ ఆంగ్ల అక్షరమాలలో 63వ అక్షరం ఏది?

= 63 − 2 సెట్లు

= 63 − 52 = 11 = K

★ 1వ అక్షరం = 27వ అక్షరం = A

★ 0వ అక్షరం = 26వ అక్షరం = Z

### మాదిరి ప్రశ్నలు

1. ఒక సంకేత భాషలో **PRATIBHA** పదాన్ని **SUDWLEKD** గా రాస్తే **KNOWLDGE** అనే పదానికి కోడ్ ఏది?
1) QRZRGOHJ 2) NQRZOGJH
3) NQIGOZRH 4) NQROZJGH

వివరణ:

| | |
|---|---|
| $P \xrightarrow{+3} S$ | $K \xrightarrow{+3} N$ |
| $R \xrightarrow{+3} U$ | $N \xrightarrow{+3} Q$ |
| $A \xrightarrow{+3} D$ | $O \xrightarrow{+3} R$ |
| $T \xrightarrow{+3} W$ | $W \xrightarrow{+3} Z$ |
| $I \xrightarrow{+3} L$ | $L \xrightarrow{+3} O$ |
| $B \xrightarrow{+3} E$ | $D \xrightarrow{+3} G$ |
| $H \xrightarrow{+3} K$ | $G \xrightarrow{+3} J$ |
| $A \xrightarrow{+3} D$ | $E \xrightarrow{+3} H$ |

జ: 2

2. ఒక సంకేత భాషలో **CRUST** అనే పదాన్ని **ZURVQ** గా రాస్తే, **OCEAN** అనే పదాన్ని ఎలా రాస్తాం?
1) LFBDK 2) LBDFK
3) KDBFL 4) KFBDL

వివరణ:

| | |
|---|---|
| $C \xrightarrow{-3} Z$ | $O \xrightarrow{-3} L$ |
| $R \xrightarrow{+3} U$ | $C \xrightarrow{+3} F$ |
| $U \xrightarrow{-3} R$ | $E \xrightarrow{-3} B$ |
| $S \xrightarrow{+3} V$ | $A \xrightarrow{+3} D$ |
| $T \xrightarrow{-3} Q$ | $N \xrightarrow{-3} K$ |

జ: 1

3. ఒక సంకేత భాషలో **ALUMINA** అనే పదాన్ని **ISARMQC** గా రాస్తే, **MINERAL** అనే పదాన్ని ఎలా రాస్తారు?
1) UPTJNDV 2) PUJTDVN
3) UPTJVDN 4) NDVJTPU

వివరణ:

| | |
|---|---|
| $A \xrightarrow{+8} I$ | $M \xrightarrow{+8} U$ |
| $L \xrightarrow{+7} S$ | $I \xrightarrow{+7} P$ |
| $U \xrightarrow{+6} A$ | $N \xrightarrow{+6} T$ |
| $M \xrightarrow{+5} R$ | $E \xrightarrow{+5} J$ |
| $I \xrightarrow{+4} M$ | $R \xrightarrow{+4} V$ |
| $N \xrightarrow{+3} Q$ | $A \xrightarrow{+3} D$ |
| $A \xrightarrow{+2} C$ | $L \xrightarrow{+2} N$ |

జ: 3

4. ఒక సంకేత భాషలో **CLIMATE** అనే పదాన్ని **XGDHVOZ** గా రాస్తే, **ANXIOUS** అనే పదాన్ని ఏ విధంగా రాస్తాం?
1) VISDJNP 2) VISDJPN
3) DSIVJPN 4) NPJDVIS

వివరణ:

| | |
|---|---|
| $C \xrightarrow{-5} X$ | $A \xrightarrow{-5} V$ |
| $L \xrightarrow{-5} G$ | $N \xrightarrow{-5} I$ |
| $I \xrightarrow{-5} D$ | $X \xrightarrow{-5} S$ |
| $M \xrightarrow{-5} H$ | $I \xrightarrow{-5} D$ |
| $A \xrightarrow{-5} V$ | $O \xrightarrow{-5} J$ |
| $T \xrightarrow{-5} O$ | $U \xrightarrow{-5} P$ |
| $E \xrightarrow{-5} Z$ | $S \xrightarrow{-5} N$ |

జ: 2

5. ఒక సంకేత భాషలో **GERMAN** అనే పదాన్ని **BYKERD** గా రాస్తే, **AMERICA** అనే పదాన్ని ఏ విధంగా రాస్తారు?
1) VGJXSZP 2) GVJXZSP
3) VGXJPSZ 4) VGXJZSP

వివరణ:

| | |
|---|---|
| $G \xrightarrow{-5} B$ | $A \xrightarrow{-5} V$ |
| $E \xrightarrow{-6} Y$ | $M \xrightarrow{-6} G$ |
| $R \xrightarrow{-7} K$ | $E \xrightarrow{-7} X$ |
| $M \xrightarrow{-8} E$ | $R \xrightarrow{-8} J$ |
| $A \xrightarrow{-9} R$ | $I \xrightarrow{-9} Z$ |
| $N \xrightarrow{-10} D$ | $C \xrightarrow{-10} S$ |
| | $A \xrightarrow{-11} P$ |

జ: 4

6. ఒక సంకేత భాషలో **CANTOR** అనే పదాన్ని **CBNNOJ** గా రాస్తే, **OBJECT** అనే పదాన్ని ఏ విధంగా రాస్తారు?
1) ODKKCN 2) ODJJNC
3) ODJJCN 4) ODCNJJ

వివరణ:

| | |
|---|---|
| $C \xrightarrow{\times 1} C$ | $O \xrightarrow{\times 1} O$ |
| $A \xrightarrow{\times 2} B$ | $B \xrightarrow{\times 2} D$ |
| $N \xrightarrow{\times 1} N$ | $J \xrightarrow{\times 1} J$ |
| $T \xrightarrow{\times 2} N$ | $E \xrightarrow{\times 2} J$ |
| $O \xrightarrow{\times 1} O$ | $C \xrightarrow{\times 1} C$ |
| $R \xrightarrow{\times 2} J$ | $T \xrightarrow{\times 2} N$ |

★ 40వ అక్షరం = 40 − 26 = 14 = N

జ: 3

7. ఒక సంకేత భాషలో **DEVELOP** అనే పదాన్ని **HJRJXDF** గా రాస్తే, **DISTINCT** అనే పదాన్ని ఏవిధంగా రాస్తారు?
1) HRLNRBFN 2) HRLRNBFN
3) HFRNRFN 4) HRNLBRFN

వివరణ:

| | |
|---|---|
| $D \xrightarrow{+4} H$ | $D \xrightarrow{+4} H$ |
| $E \xrightarrow{+5} J$ | $I \xrightarrow{+9} R$ |
| $V \xrightarrow{+22} R$ | $S \xrightarrow{+19} L$ |
| $E \xrightarrow{+5} J$ | $T \xrightarrow{+20} N$ |
| $L \xrightarrow{+12} X$ | $I \xrightarrow{+9} R$ |
| $O \xrightarrow{+15} D$ | $N \xrightarrow{+14} B$ |
| $P \xrightarrow{+16} F$ | $C \xrightarrow{+3} F$ |
| | $T \xrightarrow{+20} N$ |

ప్రతీ అక్షరానికి దాని అనురూప సంఖ్యను కలపడం ద్వారా కోడ్ ఏర్పడింది. జ: 1



8. ఒక సంకేత భాషలో **PRILIMS** అనే పదాన్ని **FIAECHO** గా రాస్తే, **DREAMS** అనే పదాన్ని ఏవిధంగా రాస్తారు?
1) TJXTGN 2) TIWTGN
3) TIWUHM 4) ఏదీకాదు

వివరణ:

| | |
|---|---|
| $P \xrightarrow{-10} F$ | $D \xrightarrow{-10} T$ |
| $R \xrightarrow{-9} I$ | $R \xrightarrow{-9} I$ |
| $I \xrightarrow{-8} A$ | $E \xrightarrow{-8} W$ |
| $L \xrightarrow{-7} E$ | $A \xrightarrow{-7} T$ |
| $I \xrightarrow{-6} C$ | $M \xrightarrow{-6} G$ |
| $M \xrightarrow{-5} H$ | $S \xrightarrow{-5} N$ |
| $S \xrightarrow{-4} O$ | |

జ: 2



రచయిత: గోలి ప్రశాంత్ రెడ్డి

## జూనియర్ ఇంటర్ తెలుగు



### ద్విపద పద్యం తెలుగువారి ఆస్తి

#### కలవారి కోడలు కలికి కామాక్షి (గద్య భాగం)

ప్రశ్నలు జవాబులు

1) "కలవారి కోడలు కలికి కామాక్షి" పాటలోని అత్తా కోడళ్ల అనుబంధాన్ని తెలియజేయండి. (3 మా.)

జ: కామాక్షిని తమ ఇంటికి తీసుకెళ్లడానికి ఆమె అన్నగారు వచ్చాడు. మీవారికి చెప్పి వచ్చి పల్లకిని ఎక్కమని చెల్లెలికి అన్న చెప్పాడు.

కామాక్షి అత్తగారు కుర్చీపీట మీద కూర్చొని ఉంది. కామాక్షి తన అత్తగారికి కొంచెం దూరంలో ఓ పక్కగా ఒదిగి నిలబడి తన అన్నగారు వచ్చాడని తనను పుట్టింటికి పంపమని అత్తగారిని వినయంగా, భయంగా అడిగింది. పక్కనే కామాక్షి మామగారు ఉన్నారు. కానీ, కామాక్షి ముందుగా తన పుట్టింటి ప్రయాణానికి అత్త అనుమతినే కోరింది అది అత్తగారిపై ఆమెకు ఉన్న గౌరవం.

కామాక్షి అత్తగారు కామాక్షిని ఓర కంటితో చూసి తనకు ఏమీ తెలియదనీ, ఆమెను మామగారిని అడగమని చెప్పింది. తాను పుట్టింటికి వెళ్లడానికి అత్తగారు అనుమతినిచ్చిందని గ్రహించి కామాక్షి లోపల అత్తగారికి దండం పెట్టుకుంది. అత్తగారు మామగారిని అడగమని చెప్పడంలో ఆమె అంగీకారం ఉంది. మర్యాద ఉంది. వీటితోపాటు తనకు సూచన కూడా ఉందని కామాక్షి తెలుసుకుంది.

2) ద్విపద ప్రక్రియ ప్రాశస్త్యాన్ని గురించి తెలియజేయండి.

జ: ద్విపద పద్యం తెలుగువారి ప్రాచీన ఆస్తి. తెలుగువారి పల్లె పదాలు, స్త్రీల పదాలు లాంటివి ద్విపద పద్య గణాలను అటూ ఇటూ మారిస్తేనో లేదా వెనక కొన్నింటిని కత్తిరిస్తేనో, చేరిస్తేనో పుడతాయి. అందుకే దేశీ కవితకు ఒరవడి దిద్దడంలో పాల్కురికి సోమనాథుడు ద్విపద పద్యాన్నే అపురూపంగా ఎన్నుకున్నారు. చిరకాలంగా, తెలుగువారు తమ సంతోషాలను, కష్టాలను, ఆనందాలను, కన్నీళ్లను ద్విపద పద్యంలోనే చెప్పారు. 'కలవారి కోడలు కలికి కామాక్షి' అనే పాట కూడా ద్విపదపద్యాల్లో నడిచిందని గమనించాలి.

#### ముఖ్యమైనవి మరికొన్ని..

జవాబుల కోసం

1) 'కలవారి కోడలు కలికి కామాక్షి' పాఠ్య సారాంశాన్ని వివరించండి. (6 మా.)

3 మార్కులు

1) "కలవారి కోడలు కలికి కామాక్షి" లోని అన్నా చెల్లెళ్ల అనుబంధాన్ని తెలియజేయండి.

2) ఎస్వీ భుజంగరాయశర్మ జీవిత విశేషాలను తెలపండి.

- మండ్ల మహేశ్వర నాయుడు

SUBSCRIBE CHANNEL

## పరిశ్రమలు

# ఆ శతాబ్దంలోనే తొలిసారి పేపర్ వినియోగం!

జనాభా అవసరాలు తీర్చే, దేశ ప్రగతిని, ఆర్థికాభివృద్ధిని నిర్ణయించే కీలక రంగం పరిశ్రమలు. దేశంలో మౌలిక వ్యవస్థల నిర్మాణంతోపాటు వివిధ రంగాల్లో స్వయంసమృద్ధి సాధించేందుకు వస్తు ఉత్పత్తి పరిశ్రమలు తప్పనిసరి. వనరుల సద్వినియోగం, ఉపాధి కల్పనకు ఇవే ప్రధాన ఆధారం. 19వ శతాబ్దంలోనే ఆధునిక పరిశ్రమల స్థాపన మొదలైనప్పటికీ స్వాతంత్ర్యం తర్వాతే పారిశ్రామికీకరణ ఊపందుకుంది. దేశంలో పరిశ్రమల రంగం ప్రస్థానం, పురోగతి, విస్తరణ తీరు, ప్రస్తుత పరిస్థితుల గురించి పోటీ పరీక్షార్థులకు స్థూల అవగాహన ఉండాలి. తొలినాళ్లలో ప్రారంభించిన ప్రధాన పరిశ్రమలు, వాటి ప్రాధాన్యం, నేడు దేశవ్యాప్తంగా ప్రభుత్వరంగంలో భారీ నిర్మాణ, తయారీ పరిశ్రమలు ఉన్న ప్రాంతాలు, పారిశ్రామిక కేంద్రాలుగా ప్రసిద్ధికెక్కిన పట్టణాల గురించి తెలుసుకోవాలి.

దుర్గాపూర్ ఇనుము ఉక్కు కర్మాగారం



1. వస్త్ర పరిశ్రమలకు సంబంధించిన వాక్యాలను సరిచూడండి.
ఎ) మనదేశంలో మొదటి వస్త్ర పరిశ్రమ పశ్చిమ బెంగాల్‌లోని పోర్టుగ్లాస్టర్ వద్ద 1818 లో ఏర్పాటు చేశారు.
బి) 1854 లో ఆధునిక వస్త్ర పరిశ్రమను మహారాష్ట్రలోని ముంబయిలో ఏర్పాటు చేశారు.
సి) 'మాంచెస్టర్ ఆఫ్ ఈస్ట్' అని ముంబయిని పిలుస్తారు.
డి) 'మాంచెస్టర్ ఆఫ్ నార్త్ ఇండియా' అని ఉత్తర్‌ప్రదేశ్‌లోని కాన్పుర్‌ను వ్యవహరిస్తారు.
1) ఎ, బి లు సరైనవి; సి, డి లు సరికావు.
2) ఎ, బి, సి లు సరైనవి, డి సరికాదు.
3) ఎ, బి, సి, డి లు సరైనవి.
4) ఎ, బి లు సరికావు; సి, డి లు సరైనవి.

2. కింది వాక్యాలను సరిచూడండి.
ఎ) మనదేశంలో మొదటి జనపనార పరిశ్రమ 1855 లో పశ్చిమ బెంగాల్‌లోని రిష్రా వద్ద ఏర్పాటు చేశారు.
బి) మొదటి పట్టు వస్త్ర పరిశ్రమను పశ్చిమ బెంగాల్‌లోని హౌరా వద్ద 1932లో ప్రారంభించారు.
సి) మనదేశంలో మొదటి ఉన్ని పరిశ్రమను ఉత్తర్‌ప్రదేశ్‌లోని లాల్ ఇమ్లీ (కాన్పుర్) వద్ద ఏర్పాటు చేశారు.
డి) మనదేశంలో జనపనార ఉత్పత్తిలో పశ్చిమ బెంగాల్ మొదటి స్థానంలో ఉంది.
1) ఎ, బి, సి, డి లు సరైనవి.
2) ఎ, బి లు సరైనవి; సి, డి లు సరికావు.
3) ఎ, బి, సి లు సరైనవి; డి సరికాదు.
4) ఎ, బి, సి, డి లు సరికావు.

3. కింది వాటిని జతపరచండి.

| కర్మాగారం | ప్రారంభించిన ఏడాది |
|---|---|
| ఎ) హిందుస్థాన్ మెషీన్ టూల్స్ | 1) 1964 |
| బి) హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ | 2) 1953 |
| సి) భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ | 3) 1956 |
| డి) భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ | 4) 1954 |

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-2, బి-1, సి-4, డి-3
3) ఎ-3, బి-1, సి-4, డి-2
4) ఎ-4, బి-3, సి-2, డి-1

4. కింది ఇనుము ఉక్కు కర్మాగారాలు, అవి ఏర్పడిన సంవత్సరాలను జతపరచండి.

| పరిశ్రమ | ప్రారంభించిన సంవత్సరం |
|---|---|
| ఎ) దుర్గాపూర్ ఇనుము ఉక్కు కర్మాగారం | 1) 1964 |
| బి) బొకారో ఇనుము ఉక్కు కర్మాగారం | 2) 1959 |
| సి) విశాఖ ఇనుము ఉక్కు కర్మాగారం | 3) 1907 |
| డి) టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ | 4) 1982 |

1) ఎ-1, బి-4, సి-2, డి-3
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-4, బి-3, సి-2, డి-1
4) ఎ-2, బి-1, సి-4, డి-3

5. కింది వాటిలో నౌకానిర్మాణ పరిశ్రమకు సంబంధించి సరికాని వాక్యాలను గుర్తించండి.
ఎ) ముంబయిలోని మజగావ్ డాక్ నిర్మాణ పరిశ్రమలో యుద్ధనౌకలు తయారుచేస్తారు.
బి) గోవా షిప్‌యార్డులో సాధారణ లాంచీలు తయారుచేస్తారు.
సి) విశాఖపట్టణంలోని హిందుస్థాన్ షిప్‌యార్డ్‌లో జలాంతర్గాములు తయారుచేస్తారు.
డి) గార్డెన్ రిచ్‌షిప్ బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ అనే కర్మాగారం చెన్నైలో ఉంది.
1) ఎ, బి 2) సి, డి 3) డి 4) సి

6. కింది వాటిలో తప్పుగా జతపరిచింది గుర్తించండి.
ఎ) వీల్ అండ్ ఎక్సెల్ ప్లాంట్ - ఎలహంక (కర్ణాటక)
బి) చిత్తరంజన్ లోకోమోటివ్ వర్క్స్ - పశ్చిమ బెంగాల్
సి) ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ - వారణాసి (ఉత్తర్‌ప్రదేశ్)
1) ఎ 2) బి 3) ఎ, బి 4) సి

7. కింది వాటిలో సరికాని జతను గుర్తించండి.
ఎ) రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ - 1982
బి) నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ - 1958
సి) స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ - 1980
1) ఎ 2) సి 3) ఎ, బి 4) బి

8. కింది వాటిని జతపరచండి.

| ఎరువుల కర్మాగారం | ఏర్పాటు చేసిన సంవత్సరం |
|---|---|
| ఎ) ఫర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ | 1) 1974 |
| బి) నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ | 2) 1961 |
| సి) ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ - ట్రావెన్‌కోర్ | 3) 1966 |
| డి) మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ | 4) 1943 |

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-1, బి-2, సి-4, డి-3
3) ఎ-2, బి-1, సి-4, డి-3
4) ఎ-4, బి-3, సి-2, డి-1

9. కింది వాక్యాలను సరిచూడండి.
ఎ) టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీని జంషెడ్‌జీ టాటా ఏర్పాటు చేశారు.
బి) ఇది సువర్ణరేఖ, ఖర్కే నది ఒడ్డున ఉంది.
సి) దీన్ని ఝార్ఖండ్‌లో సక్చీ ప్రాంతంలో ఏర్పాటు చేశారు.
డి) ఇది మనదేశంలో మొదటి ప్రైవేటు ఇనుము ఉక్కు కర్మాగారం.
1) ఎ, బి లు సరైనవి; సి, డి లు సరికావు
2) ఎ, బి, సి, డి లు సరైనవి.
3) ఎ, బి, సి లు సరైనవి; డి సరికాదు.
4) ఎ, బి, డి లు సరైనవి; సి సరికాదు.

### డీఎస్సీ - 2025 జాగ్రఫీ

భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్



10. కింది వాక్యాలను సరిచూడండి.
ఎ) నేషనల్ జ్యూట్ బోర్డును 2010 లో కోల్‌కతాలో స్థాపించారు.
బి) ది సెంట్రల్ సిల్క్ బోర్డును బెంగళూరులో 1948 లో ఏర్పాటు చేశారు.
సి) సెంట్రల్ ఊల్ డెవలప్‌మెంట్ బోర్డును 1987 లో జోధ్‌పుర్‌లో ఏర్పాటు చేశారు.
డి) నేషనల్ టెక్స్‌టైల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్‌లోని రేణిగుంటలో ఉంది.
1) ఎ, బి లు సరైనవి; సి, డి లు సరికావు.
2) ఎ, బి, సి, డి లు సరికావు.
3) ఎ, బి, సి లు సరైనవి; సి సరికాదు.
4) ఎ, బి, సి, డి లు సరైనవి.

11. కింది వాటిని జతపరచండి.

| పరిశ్రమలు | ఏర్పాటు చేసిన సంవత్సరం |
|---|---|
| ఎ) హిందుస్థాన్ సాల్ట్ లిమిటెడ్ | 1) 1970 |
| బి) హిందుస్థాన్ పేపర్ కార్పొరేషన్ లిమిటెడ్ | 2) 1959 |
| సి) హిందుస్థాన్ ఫొటోఫిల్మ్ లిమిటెడ్ | 3) 1965 |
| డి) సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ | 4) 1960 |

1) ఎ-1, బి-4, సి-2, డి-3
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-2, బి-1, సి-4, డి-3
4) ఎ-4, బి-1, సి-2, డి-3

12. కింది వాటిలో సరికాని వాక్యాలను గుర్తించండి.
ఎ) పెరంబదూర్‌లోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో బ్రాడ్‌గేజ్, మీటర్‌గేజ్ బోగీలను తయారుచేస్తారు.
బి) ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాశిలో ఉన్న డీజిల్ లోకోమోటివ్ వర్క్స్‌లో డీజిల్ రైలు ఇంజిన్లను తయారుచేస్తారు.
సి) చిత్తరంజన్ లోకోమోటివ్ వర్క్స్‌లో ఎలక్ట్రికల్ ఇంజిన్లను తయారుచేస్తారు.
డి) కపుర్తల (పంజాబ్)లోని రైల్ కోచ్ ఫ్యాక్టరీలో ఎయిర్ కండిషన్ బోగీలను తయారుచేస్తారు.
1) ఎ 2) డి 3) సి 4) ఎ, బి

13. కింది వాటిలో కాగితపు పరిశ్రమకు సంబంధించి వాక్యాలను సరిచూడండి.
ఎ) మనదేశంలో మొదటి కాగితపు పరిశ్రమ 1832 లో పశ్చిమ బెంగాల్‌లో సేరంపుర్ వద్ద ఏర్పాటు చేశారు.
బి) రాయల్ బెంగాల్ పేపర్ మిల్లును 1870 లో కోల్‌కతా సమీపంలో బాలిగంజ్‌లో ఏర్పాటు చేశారు.
సి) మనదేశంలో మొదటి న్యూస్‌ప్రింట్ పరిశ్రమను మధ్యప్రదేశ్‌లోని నెపా నగర్‌లో 1955 లో ఏర్పాటు చేశారు.
డి) మన దేశంలో 14వ శతాబ్దంలో మొదటిసారిగా పేపర్ వినియోగించారు.
1) ఎ, బి, సి లు సరైనవి. 2) ఎ, బి లు సరైనవి.
3) ఎ, బి, సి, డి లు సరైనవి.
4) ఎ, బి, సి, డి లు సరికావు.

14. కింది వాటిలో ఇండియన్ డ్రగ్స్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్‌కు సంబంధించి సరైన వాక్యాలను గుర్తించండి.
ఎ) ఈ ఇంజినీరింగ్ పరిశ్రమకు సంబంధించిన ఉత్తరాఖండ్ (రిషికేష్) యూనిట్‌లో యాంటీబయాటిక్స్ తయారుచేస్తారు.
బి) తమిళనాడులోని చెన్నై యూనిట్‌లో దీనికి సంబంధించిన సర్జికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ తయారుచేస్తారు.
సి) హైదరాబాద్ యూనిట్‌లో సింథటిక్ డ్రగ్స్ తయారుచేస్తారు.
డి) ప్రధాన కార్యాలయం దిల్లీలో ఉంది.
1) ఎ, బి లు సరైనవి; సి, డి లు సరికావు.
2) ఎ, బి, సి లు సరైనవి; డి సరికాదు
3) ఎ, బి లు సరికావు; సి, డి లు సరైనవి.
4) ఎ, బి, సి, డి లు సరైనవి.

15. కింది వాటిని జతపరచండి.

| మొదటి పరిశ్రమ | ప్రాంతం |
|---|---|
| ఎ) మొదటి సిమెంట్ పరిశ్రమ | 1) ధన్‌బాద్ |
| బి) మొదటి గాజు పరిశ్రమ | 2) ఘట్‌శిల |
| సి) మొదటి రాగి పరిశ్రమ | 3) ఫిరోజాబాద్ |
| డి) మొదటి లెడ్ పరిశ్రమ | 4) చెన్నై |

1) ఎ-4, బి-3, సి-2, డి-1
2) ఎ-4, బి-1, సి-2, డి-3
3) ఎ-2, బి-1, సి-4, డి-3
4) ఎ-1, బి-2, సి-3, డి-4

16. కింది వాటిలో బొకారో ఇనుము ఉక్కు పరిశ్రమకు సంబంధించి సరికాని వాక్యాలను గుర్తించండి.
ఎ) ఈ పరిశ్రమను 1964లో ఝార్ఖండ్‌లో ఏర్పాటు చేశారు.
బి) రష్యా సహకారంతో నిర్మించారు.
సి) ప్రస్తుతం దేశంలో అతిపెద్ద ఇనుము ఉక్కు కర్మాగారం.
డి) 4వ పంచవర్ష ప్రణాళికలో భాగంగా ఏర్పాటు చేశారు.
1) ఎ 2) బి 3) సి 4) డి



రచయిత: బండ్ల శ్రీధర్

### సమాధానాలు

1-3, 2-1, 3-2, 4-4, 5-3, 6-4, 7-2, 8-3, 9-2, 10-4, 11-3, 12-2, 13-3, 14-4, 15-1, 16-4.

(c) eenadu

## భారతదేశం - ఐటీ కేంద్రాలు

**సాంకేతిక రంగం నానాటికీ పురోగతి సాధిస్తూ, దేశాభివృద్ధిలో పాలుపంచుకుంటోంది. దేశ ఆర్థిక రంగంలో ఈ పరిశ్రమ కీలకపాత్ర పోషిస్తోంది. ఐటీ వృద్ధి కోసం ప్రభుత్వాలు ఐటీ పార్క్‌లను స్థాపిస్తున్నాయి. ఆయా పార్క్‌లు దినాదినాభివృద్ధి చెందుతూ పలు కంపెనీలను ఆకర్షిస్తూ ప్రగతి పథంలో నడుస్తున్నాయి. సమాచార సాంకేతిక పరిశ్రమ (ఐటీ పరిశ్రమ) సమాచారాన్ని నిక్షిప్తం, విస్తరింపజేయడంలో తోడ్పడుతుంది. భారతదేశంలోని ఐటీ పార్క్‌లు, స్థాపన, విస్తరణ, ప్రధాన కంపెనీలు, తదితరాలపై పోటీపరీక్షార్థులు దృష్టిసారించాలి.**

# దేశాభివృద్ధిలో కీలకం.. సమాచార సాంకేతిక పరిశ్రమ!

భారతదేశంలో ఐటీ పరిశ్రమ స్థాపనకు దోహదపడిన ప్రధాన కారకాలు: మానవ వనరుల లభ్యత, వ్యయం, వ్యవస్థాపకులు. దేశంలోని బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, పుణె, దిల్లీ తదితర నగరాల్లో ఐటీ పరిశ్రమ బాగా అభివృద్ధి చెందింది.

**White Field:** భారతదేశ సిలికాన్ వ్యాలీగా పేరొందిన బెంగళూరు నగరం దేశంలోని ఐటీ కేంద్రాలకు మార్గనిర్దేశంగా నిలుస్తోంది.

- ✦ బెంగళూరులో ప్రారంభమైన ఐటీ విప్లవం నేడు అనేక భారతీయ నగరాలకు విస్తరించింది. ఈ సఫలీకృత విధానాలనే ఆయా నగరాలు కూడా అనుకరిస్తున్నాయి.
- ✦ దేశంలో అతిపెద్ద సాఫ్ట్‌వేర్ ఎగుమతిదారుగా, ప్రధాన సెమీకండక్టర్ హబ్‌గా ఉండటంతో బెంగళూరును 'సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియా'గా పిలుస్తారు.

### బెంగళూరులోని ఉత్తమ ఐటీ హబ్స్

*ఇంటర్నేషనల్ టెక్ పార్క్ బెంగళూరు:*

ఇది భారతదేశం, సింగపూర్ మధ్య దృఢమైన, దీర్ఘకాల సంబంధానికి చిహ్నంగా నిలుస్తుంది.

- ❒ రెండు దేశాల మధ్య జాయింట్ వెంచర్‌లో భాగంగా దీన్ని రూపొందించారు. నగరంలోని పురాతన టెక్‌పార్కుల్లో ఒకటిగా దీన్ని పరిగణిస్తారు.
- ❒ 69 ఎకరాల విస్తీర్ణంలో 1994 జనవరిలో ప్రారంభించారు.
- ❒ బెంగళూరు ఉత్తమ ఐటీ టెక్ పార్కుల జాబితాలో అగ్రస్థానంలో ఉంది.

*మాన్యత ఎంబసీ బిజినెస్ పార్క్:*

బెంగళూరులోని అగ్రశ్రేణి సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్‌లో మాన్యత ఎంబసీ బిజినెస్ పార్క్ ఒకటి. ఇది బెంగళూరు ఉత్తర భాగంలో ఉంటుంది.

- ❒ ఇది 50కి పైగా బహుళజాతి కంపెనీలకు (ఎంఎన్‌సీ) నిలయంగా మారింది.
- ❒ ఈ ఐటీ పార్క్ బెంగళూరు విమానాశ్రయం, కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో ఉండటంతో దీని ప్రాధాన్యత పెరిగింది.
- ❒ 2005లో 300 ఎకరాల్లో దీన్ని అభివృద్ధి చేశారు. ఈ ఐటీ పార్క్ 81% ఆక్యుపెన్సీ రేటు కలిగి ఉంది.
- ❒ IBM, కాగ్నిజెంట్ టెక్నాలజీస్, ఫిలిప్స్, ఇతర పేరుగాంచిన సంస్థలెన్నో ఈ పార్క్‌లో కార్యకలాపాలను నిర్వర్తిస్తున్నాయి.

### బాగ్మనే టెక్‌పార్క్

బెంగళూరులోని సి.వి.రామన్‌నగర్‌లో ఉన్న ఒక ప్రసిద్ధ వ్యాపార ఉద్యానవనం.

- ❒ ఇది అత్యాధునిక మౌలిక సదుపాయాలు, వ్యూహాత్మక స్థానానికి పేరుగాంచింది.
- ❒ తూర్పు బెంగళూరులోని మెట్రో రవాణా కేంద్రాలు, సంప్రదాయ నివాస ప్రాంతాలకు సమీపంలో ఉండటంతో ఈ ఐటీ పార్క్ అనేక నాలెడ్జ్ కార్పొరేషన్లకు ప్రాధాన్యతనిస్తుంది.



- ❒ ఈ ఐటీ పార్క్‌ను బాగ్మనే గ్రూప్ నిర్మించి, నిర్వహిస్తోంది. ఇది అనేక ప్రఖ్యాత బహుళజాతి కంపెనీలకు నిలయంగా మారింది.
- ❒ దీన్ని 42 ఎకరాల విస్తీర్ణంలో 1998లో ప్రారంభించారు.
- ❒ ఈ టెక్‌పార్క్ 10 విశాలమైన భవనాలను కలిగి, విభిన్న వ్యాపార అవసరాలను తీర్చడానికి వివిధ పరిమాణాలు, పలు సౌకర్యాలతో కూడిన అద్దె కార్యాలయ స్థలాల శ్రేణిని కూడా అందిస్తోంది.
- ❒ ఈ పార్క్‌లో ఒరాకిల్స్, నైకి, డెల్, టెక్సాస్ ఇన్‌స్ట్రుమెంట్ లాంటి ప్రఖ్యాత కంపెనీలు ఉన్నాయి.

### హైటెక్‌సిటీ

HITEC City - Hyderabad Information Technology and Engineering Consultancy City

- ❒ హైదరాబాద్‌లో ప్రధాన టెక్నాలజీ కేంద్రంగా హైటెక్‌సిటీ ఉంది. ఈ ప్రాంతాన్నే సైబరాబాద్ అంటారు.
- ❒ ఈ నగరంలోని అవస్థాపనా సౌకర్యాలు, ప్రభుత్వ విధానాల తోడ్పాటుతో సైబరాబాద్ ఒక ప్రధాన ఐటీ పరిశ్రమ గమ్యస్థానంగా అవతరించింది.
- ❒ దీన్ని 1998లో నాటి ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయీ ప్రారంభించారు.
- ❒ హైటెక్ సిటీ సుమారు 200 ఎకరాల్లో విస్తరించి ఉంది.
- ❒ అమెజాన్, ఫేస్‌బుక్, మైక్రోసాఫ్ట్, ఒరాకిల్, ఐబీఎం, ఇన్ఫోసిస్ టెక్నాలజీ, యాక్సెంచర్, కాగ్నిజెంట్, జెన్‌పాక్ట్, సెయిలోటెక్, నోవార్టిస్, హ్యుందయ్ మోబిస్ తదితర కంపెనీలు ఇక్కడి నుంచి తమ కార్యకలాపాలను నిర్వర్తిస్తున్నాయి.





### గచ్చిబౌలి

- ✦ హైదరాబాద్ వాయవ్య భాగంలో ఈ ప్రాంతం ప్రముఖ ఐటీ కేంద్రంగా అభివృద్ధి చెందింది.
- ✦ హైదరాబాద్ కేంద్రంగా నడిచే సాఫ్ట్‌వేర్ పరిశ్రమలకు ప్రధాన కేంద్రంగా మారింది.
- ✦ ప్రధాన ఐటీ కంపెనీలైన మైక్రోసాఫ్ట్, అమెజాన్, డెలాయిట్, యాక్సెంచర్, గూగుల్, విప్రో, ఇన్ఫోసిస్ లాంటి పరిశ్రమలకు ఈ ప్రాంతం నిలయంగా ఉంది.
- ✦ అమెజాన్ ప్రపంచంలోనే తన రెండో పెద్ద క్యాంపస్‌ను ఇక్కడ ప్రారంభించింది.
- ✦ తెలంగాణ ప్రభుత్వం అంకుర సంస్థలను ప్రోత్సహించడానికి T-Hub, We-Hubలను ప్రారంభించింది.

**ఏపీపీఎస్సీ, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం**
**జాగ్రఫీ**

*RMZ ఎకోస్పేస్:*

ఇది బెంగళూరులోని కొత్త సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ - ఔటర్‌రింగ్ రోడ్డులో ఉన్న పర్యావరణ అనుకూల భవనం. దీన్ని 2008లో 25 ఎకరాల విస్తీర్ణంలో ప్రారంభించారు.

- ❒ ఈ ప్రాజెక్టులో భాగంగా 9 టవర్లు నిర్మించారు. దీని పర్యావరణ అనుకూల డిజైన్ స్థిరమైన ఆర్కిటెక్చర్ భవిష్యత్తును సూచిస్తుంది.
- ❒ RMZ ఎకోస్పేస్‌లో బ్రాడ్‌కాం, మైక్రోలాండ్, RMZ కార్ప్, క్యాప్‌జెమినీ లాంటి కంపెనీలు ఉన్నాయి.
- ❒ ఈ ఎకోస్పేస్ బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయానికి 47 కిలోమీటర్ల దూరంలో ఉంది.

*ఎలక్ట్రానిక్ సిటీ:*

బెంగళూరులోని అనేకల్ తాలూకాలో ఉన్న ఒక సమాచార సాంకేతిక కేంద్రం.

- ❒ కొనప్పన అగ్రహార, దొడ్డతోగూర్ సమీపంలో 800 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ఈ ఎలక్ట్రానిక్ సిటీలో అనేక ఎలక్ట్రానిక్, ఐటీ పార్కులు ఉన్నాయి.
- ❒ దేశంలోని అతిపెద్ద పారిశ్రామిక పార్కుల్లో ఎలక్ట్రానిక్ సిటీ ఒకటి.
- ❒ దీన్ని KEONICS (కర్ణాటక రాష్ట్ర ఎలక్ట్రానిక్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) 1978లో స్థాపించింది.
- ❒ ఇందులో ఇన్ఫోసిస్, విప్రో, టీసీఎస్, హెచ్‌సీఎల్, టెక్ మహీంద్రా లాంటి జాతీయ, అంతర్జాతీయ దిగ్గజ సంస్థలతో పాటు 200లకు పైగా కంపెనీలు ఉన్నాయి.
- ❒ ఇందులో లక్ష మంది కంటే ఎక్కువగా ఉపాధి పొందుతున్నారు.
- ❒ దేశ ఎగుమతుల్లో సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ ఉత్పత్తుల్లో అధిక భాగం ఇక్కడి నుంచే లభిస్తున్నాయి.



రచయిత
పి.కె. వీరాంజనేయులు
విషయ నిపుణులు

*సర్జాపూర్ మరాతహళ్లి*

బెంగళూరు నగరంలోని నూతన ఐటీ హబ్ - సర్జాపూర్.

- ❒ వైట్‌ఫీల్డ్, ఎలక్ట్రానిక్ సిటీ లాంటి అభివృద్ధి చెందిన ఐటీ కారిడార్లకు సమీపంలో ఉండటంతో ఇది ప్రముఖ ఐటీహబ్‌గా అభివృద్ధి చెందింది.
- ❒ సర్జాపూర్ పారిశ్రామిక ప్రాంతంలో 1000 ఎకరాలకు పైగా భూమిని ఈ ప్రాజెక్టు కోసం కేటాయించారు. ఈ ప్రాంతం అనేక ప్రముఖ ఐటీ కంపెనీలకు నిలయంగా మారింది.
- ❒ సర్జాపూర్ బెంగళూర్ అర్బన్ జిల్లాలోని అనేకల్ తాలుకాలో ఆగ్నేయ భాగంలో ఉంది.

### ఎంబసీ టెక్ విలేజ్

ఎంబసీ టెక్ విలేజ్ అనేది బెంగళూరులోని సర్జాపూర్ మరతాహళ్లి ఓఆర్ఆర్‌లోని ఐటీ కారిడార్‌లో ఉన్న ఒక పెద్ద అభివృద్ధి స్థలం.

- ❒ ఇది 80 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఉంది.
- ❒ ఈ టెక్ విలేజ్ వాణిజ్య, రిటైల్, హాస్పిటాలిటీ రంగాలను కలిగి ఉంది.
- ❒ ఈ ఐటీ పార్క్ వైట్‌ఫీల్డ్, ఎలక్ట్రానిక్ సిటీ, ఐటీహబ్‌లను అనుసంధానించి ఉంది.
- ❒ ఎంబసీ టెక్‌విలేజ్‌ను 2008లో ప్రారంభించారు.
- ❒ ఈ టెక్ విలేజ్‌లో సిస్కో, ఎలి లిల్లీ, సీఎస్‌జీ, ఫ్లిప్‌కార్ట్ లాంటి 40కి పైగా అగ్రశ్రేణి కంపెనీలు తమ వ్యాపార కార్యక్రమాలను నిర్వర్తిస్తున్నాయి.



## 557 Word of the Day

### *Neoteric*

***Telugu meaning:*** సరికొత్త, ఆధునిక

***English meaning:*** The word neoteric (నియోటెరిక్) is an adjective that describes something modern, new, or recent in style or concept.

***Synonyms:*** Innovative, Novel

***Antonyms:*** Old-fashioned, Outdated

***Usage:*** **1.** His neoteric approach to business transformed the company's outdated strategies into modern ones.

**2.** The artist's neoteric ideas introduced a fresh perspective to contemporary art.

## *Latest Updates*

### *Indian Airforce - Agniveer Vayu (Sports 02/2025) Posts*

Indian Air Force invites online applications from unmarried Indian male candidates for Recruitment Trials of Outstanding Sportsmen to join the IAF as an Agniveer vayu (Sports). The registration fee is Rs.100. Eligible candidates can apply online between 13 February 2025 to 22 February 2025.

### *DCIL, Visakhapatnam*

Dredging Corporation of India Limited (DCIL), Seethammadhara, Visakhapatnam invites applications for the Consultant for Inland Dredging, Hydrographic Surveyor, Project Consultant, etc posts on a contract basis. The total number of posts is 22. Eligible candidates can apply online before 25 February 2025.

### *Did You Apply..?*

*Today (February 11) is the last date for the following jobs.*

- ☛ 37 posts in SMP, Kolkata. ***Qualification:*** Degree.
- ☛ 18 Jobs in NIEPMD. ***Qualification:*** PG, MPhil, Degree, BED.
- ☛ Project Manager Posts in NHAI. ***Qualification:*** B.Tech (Civil).

*For more information and other notifications - scan QR code*





**పదార్థం లేదా మూలకం ఏర్పడటంలో పరమాణువులు కీలక పాత్ర పోషిస్తాయి. పరమాణువులన్నీ కలిసి అణువులను, అణువులన్నీ కలిసి పదార్థాలను ఏర్పరుస్తాయి. 1808లో జాన్ డాల్టన్ అనే శాస్త్రవేత్త పరమాణు సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు.**

**☛ ఈ వీడియోలో పరమాణు పరిమాణం, అయనీకరణ శక్తి, పరమాణు ఎఫినిటీ, రుణవిద్యుదాత్మకత, ధనవిద్యుదాత్మకత మొదలైన అంశాలను విశ్లేషణాత్మకంగా ఉదాహరణలతో వివరించారు.**

ఈ వీడియోను ఈనాడు ఈప్రతిభ యూట్యూబ్ ఛానల్‌లో వీక్షించండి.. మరిన్ని వీడియోలు 'రైల్వే పరీక్షల ప్రత్యేకం' కోర్సులో అందుబాటులో ఉన్నాయి.

## *Current Affairs*

Union Minister for New and Renewable Energy, Pralhad Joshi said, India has reached a major milestone by surpassing 100 GW of installed solar power capacity. This milestone strengthens India's position as a global leader in renewable energy and marks a crucial step toward the country's goal of 500 GW of non-fossil fuel-based energy capacity by 2030.



☛ India's solar sector has seen an unprecedented growth of 3,450% over the past decade (2014-24), with installed capacity increasing from 2.82 GW in 2014 to 100 GW in 2025.

The Ministry of Defence signed a contract with Bharat Electronics Limited (BEL) for the procurement of 28 EON-51 systems for 11 New Generation Offshore Patrol Vessels and three Cadet Training Ships for the Indian Navy on 8 February 2025. The contract will cost over Rs.642 crore.

According to data from the Department for Promotion of Industry and Internal Trade (DPIIT), India has surpassed the $1 trillion mark in cumulative Foreign Direct Investment (FDI) inflows from April 2000 to September 2024. This milestone includes $109,219 million in total FDI during the period, with equity investments amounting to Rs.45.96 trillion ($708.65 billion). Over 69 percent of these inflows were recorded in the last decade (April 2014–September 2024).




For more Current Affairs: Scan QR code

## *Simple Interest*

**1.** If the interest on a sum of money is $\frac{1}{4}$ of the principle and the number of years equal to rate of interest. Find the rate.
A) 4% B) 5% C) 6% D) 7%

**2.** If a sum of money becomes 3 times its original amount in 8 years at simple interest. Find the rate.
A) 25% B) 30%
C) 27% D) 24%

**3.** In how many years a sum of money becomes 4 times of its original amount at 15% rate of interest? (Simple Interest)
A) 30 years B) 25 years
C) 20 years D) 23 years

**4.** If a sum of money becomes 2 times itself in 5 years, then in how many years it would become 3 times itself at the same rate of interest (SI).
A) 15 years B) 12 years
C) 13 years D) 10 years

**5.** On a certain sum, the simple interest at the end of $12\frac{1}{2}$ years becomes $\frac{3}{4}$ of the sum. What is the rate of interest?
A) 3% B) 4%
C) 6% D) 8%

**6.** A person invested his money in a mutual fund and obtained 5 times of his money in 20 years. How many times will it become in 40 years?
A) 8 times B) 9 times
C) 10 times D) 15 times

**7.** Ramu borrows Rs.900 at the rate of 18% p.a. simple interest and Krishna borrows Rs.1000 at the rate of 15% p.a. SI. In how many years will their amount of debit will equal?
A) $8\frac{1}{2}$ years B) $8\frac{1}{3}$ years
C) $8\frac{3}{4}$ years D) $8\frac{2}{3}$ years

**8.** Rs.4300 becomes Rs.4644 in 2 years at simple interest. Find the principle amount that will become Rs.10104 in 5 years at the same R%.
A) 7200 B) 8420
C) 9260 D) 5710

**9.** Shiva borrowed Rs.7000 from Praveen at 10% p.a. simple interest for 4 yrs. He then added some more money and lent it to Vinay for the same period at 13% p.a. If Shiva gains Rs.2400 on the whole transaction. How much money did he add?
A) Rs.4600 B) Rs.4000
C) Rs.3600 D) Rs.3000

## Bank Exams

### *Quantitative Aptitude*

**10.** Ashish borrowed a sum of money from a nationalised bank at 12% simple interest per annum and the same amount at 10% simple interest per annum both for the same period. He cleared the first loan 6 months before the scheduled date of repayment and repaid the second loan just at the end of the scheduled period. If in each case he had to pay Rs.3250 an amount then how much and for what time did he borrow?
A) 2500, 4 B) 2000, 3
C) 2500, 3 D) 2000, 4

**11.** A sum of money amount to Rs.5200 in 5 years and Rs.5680 in 7 years at simple interest. The rate of interest per annum is...
A) 4% B) 7% C) 5% D) 6%

**12.** The difference between simple interest received from two different source on Rs.7200 for 3 years is Rs.54. Then what is the difference their rates of interest?
A) 0.25% B) 0.50%
C) 0.75% D) 0.85%

**13.** A man invested Rs.2500 at R = 8% p.a. on Simple Interest for T years and received Rs.800 as interest. Find the value of T.
***(IBPS - RRB Clerk Pre - 2024)***
A) 5 B) 3 C) 6 D) 4

**14.** A man invested Rs.4000 on Simple Interest at certain rate of interest for some years. If R is two times of the time for man invested and he received Rs.2880 as interest then find R.
***(IBPS - RRB Clerk Pre - 2024)***
A) 20% B) 12% C) 15% D) 9 %

**15.** Vishwa borrowed a total amount Rs.30,000 part of it on SI rate 12% p.a. and remaining on SI rate of 10% p.a. If at the end of two years he paid in all Rs.36,480 to settle the loan amount. What was the amount borrowed at 12% p.a?
A) 12,000 B) 16,000
C) 17,500 D) 18,000

**16.** After four year the simple interest received on Rs.12750 at (x + 12)% is Rs.2040 more than the SI received at 15% rate p.a. Find the value of x.
A) 7 B) 8
C) 9 D) 10

*Scan the QR code for Key*

***Writer:*** *V. Srinivas, Subject Expert*

(c) eenadu